# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 25 జూలై 2024 | సంపుటి: 17 | సంచిక: 82 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాఢ మాసము , దక్షిణాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:02 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దారుణమైన ఆరోపణలు

**బడ్జెట్‌లో అన్నిరాష్ట్రాల పేర్లు ప్రస్తావించడం అసాధ్యం**
**గతంలో కాంగ్రెస్‌కూడా బడ్జెట్ ప్రసంగంలో ఇలాగేచేసింది**
**రాజ్యసభలో విపక్షాల విమర్శలపై నిర్మల కౌంటర్**
**బడ్జెట్ తీరుపై విపక్షాల నిరసన**

న్యూఢిల్లీ,జూలై24: కేంద్ర బడ్జెట్ విపక్షాపూరితంగా ఉ ందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. విపక్షాలు 'దారుణమైన ఆరోపణలు' చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. తమ రాష్ట్రాలకు నిధులు, పథకాలు మంజూరు చేయలేదంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష పార్టీలు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. విపక్ష చూపారంటూ కాంగ్రెస్ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన ఆరోపణలపై నిర్మలా సీతారామన్ రాజ్యసభలో బుధవారంనాడు మాట్లాడుతూ, విపక్షాలు మరీ ముఖ్యంగా మల్లికార్జున్ ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. చాలా రాష్ట్రాలు పేర్లు మంత్రి ప్రస్తావించ లేదని, కేవలం రెండు రాష్ట్రాల పేర్లే ప్రస్తావించానని ఖర్గే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం ఈ దేశాన్ని పాలించింది. చాలా బడ్జెట్‌లు కూడా ప్రవేశపెట్టింది. ప్రతి బడ్జెట్‌లోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించే అవకాశం రాదనే విషయం ఆ పార్టీకి బాగా తెలుసు' అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ సమర్పించగా, ఈ ఏడాది మొత్తానికి మంగళవారం మిగతా 12లో..




## మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి

రాహుల్‌ను కోరిన పలు రాష్ట్రాల రైతులు

న్యూఢిల్లీ,జూలై24: ధాన్యానికి ఇచ్చే మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఇండియా కూటమి తరపున కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మిగతా 12లో..

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారు
మహాలక్ష్మి పథకంతో కార్మికుల పెరిగిన భారం
ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్‌రావు



హైదరాబాద్,జూలై24: ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల మిగతా 2లో..

## ఆర్టీసిని ఆగంచేసిన చరిత్ర హరీష్‌ది

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసిని బొందపెట్టింది
ప్రశ్నోత్తరాల సమయంలో గట్టిగా జవాబిచ్చిన మంత్రి పొన్నం



హైదరాబాద్,జూలై24: ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం సాగింది. గత ప్రభుత్వం ఆర్టీసీని చంపాలని చూసిందని పొన్నం ఆరోపించారు. ఆర్టీసీ యూనియన్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. రూ. 280 కోట్ల బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. హరీశ్ రావు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయన్నారు. హరీష్ రావు ఆర్టీసీ గౌరవాధ్యక్షులుగా ఉన్నారని గుర్తు చేశారు. రిటైర్డ్ ఆఫీసరైన వాళ్ల బంధువును మిగతా 12లో..

# కేసీఆర్ పోరాటం.. రామాయణమంత

తెలంగాణ శాసించేస్థాయిలోనే ఉండాలి
యాచిస్తే కేంద్రం పట్టించుకోదు
అనేక సందర్భాల్లో కేంద్రంతో పోరాడం
బడ్జెట్‌పై జరిగిన చర్చలో కేటీఆర్



హైదరాబాద్,జూలై24: కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకుంటే భారతమంత అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశ అత్యున్నత సభ పార్లమెంట్. ఏపీ పునర్విభజన చట్టం ఏదైతో ఉ న్నదో అందులో రెండురాష్ట్రాలకు హామీ ఇచ్చారు. అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు హామీలు ఇచ్చారు. 35పైగా హామీలు ఇచ్చారు. ఒక రాష్ట్రానికి చేయూతనిచ్చి.. మరో రాష్ట్రానికి మొండిచేయిచూపడం అన్యాయం. పక్కవారు బాగుపడితే సంతోషపడుతాం. ఆంధ్ర రాష్ట్రానికి డబ్బులు ఇచ్చారు సంతోషం. మనకు ఇవ్వలేదనే తెలంగాణలోని ప్రతిబిడ్డలో ఉన్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంత చిన్నచూపా అనే బాధ తప్పకుండా ఉన్నది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా.. ఎవరు ఇబ్బంది పెట్టినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో మిగతా 2లో..

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

**ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ**
**కేంద్రంతీరు, తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ**
**నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన**
**తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్**
**ఆగస్ట్ 2వరకు అసెంబ్లీ సమావేశాలు**
**సాగునీటి ప్రాజెక్టులపై మండలిలో చర్చ**

హైదరాబాద్,జూలై24: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా మిగతా 2లో..

## ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే..

కేసీఆర్ సిద్ధమా?.. ప్రశనించిన సిఎం రేవంత్
కేటీఆర్, హరీష్‌రావుల ప్రశ్నకు సమాధానం

హైదరాబాద్,జూలై24: రాష్ట్రానికి నిధుల కోసం దిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రానికి మిగతా 2లో..



## కమలాహ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

డెమొక్రటిక్ అభ్యర్థిత్వత్వం దాదాపుగా ఖరారు
పోరాడితేనే విజయం దక్కుతుందన్న కమలా

**అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్న అమెరికా ఉపాధ్యక్షురాలు తొలి ప్రసంగం చేశారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అన్న ఆమె.. ఈ ఎన్నికల్లో డెమొక్రాట్ల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ దాదాపు ఖరారైనట్లే. పార్టీల మెజార్టీ నేతలు ఆమెకు మద్దతు ప్రకటించడంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల అనంతరం తొలిసారిగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. దేశ భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని తెలిపారు.**




వాషింగ్టన్,జూలై24: విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్ద పెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలు జరుపుతున్నారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చిన వారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కానీ, మా పార్టీ అలా కాదు. మేం ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నాం. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే మాకు 24 గంటల్లోనే (హారిస్ అభ్యర్థి అవుతారన్న వార్తల తర్వాత) భారీ ఎత్తున విరాళాలు అందాయి. ప్రజల మద్దతుతోనే అది సాధ్యమైంది. ప్రజా ప్రయోజనాలే తొలి ప్రాధాన్యంగా మేం పాలన అందిస్తాం అని కమలా హారిస్ తెలిపారు. ఈ దేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. అమెరికన్ల భవిష్యత్తు తరాల కోసం, స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం. అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలి. మాతృత్వపు స్వేచ్ఛను మేం గౌరవిస్తాం. తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుంది. వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం అని హారిస్ అన్నారు. పోరాడినప్పుడే విజయం దక్కుతుంది అని పేర్కొన్నారు.

## తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి

పునర్విభజన చట్టంకింద ఎన్నో అభివృద్ధి పనులు
తెలుసుకోకుండా బడ్జెట్‌పై పోటీపడి విమర్శలా?
బయ్యారం ఉక్కు సాధ్యంకాదనే పెట్టలేదు
అసెంబ్లీలో తీర్మానంపై మండిపడ్డ కిషన్ రెడ్డి
సింగరేణిని ప్రవేటీకరించం: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై24: భారాస, కాంగ్రెస్ నేతలు పోటీపడి మరీ ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, ఓట్ల కోసం తప్ప ప్రజలకు నిధులు ఖర్చు చేయట్లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాల కోసం కేంద్రం రూ.6లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని భారాస, కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. పునర్విభజన చట్టం కింద అనేక హామీలు అమలు చేశాం. రామగుండంలో విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశాం. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేశారు. గిరిజన వర్సిటీ కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది. మిగతా 2లో..





## రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై24: ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. మిగతా 12లో..

## కొరడా ఝుళిపిస్తున్న 'మా '

అవమానకర కంటెంట్ ప్రసారం పలు యూట్యూబ్ ఛానళ్లపై వేటు

హైదరాబాద్,జూలై24: 'మా' సినిమా కళాకారులపై అసభకరమైన, అవమానకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేసినందుకు గాను 25 యూట్యూబ్ ఛానెళ్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ అణిచివేతలో భాగంగా 'మా' మరో అడుగు ముందుకు వేసింది. తాజాగా అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న 18 యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) తెలిపింది. ఈ మేరకు మా రద్దు చేసిన ఆ యూట్యూబ్ ఛానళ్ల వివరాలను సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఆ క్రమంలో..' మా అసోషియాన్ తరపున, మేము అన్ని యూట్యూబర్‌లు మరియు సోషల్ మీడియా ట్రోలర్‌లను గమనించవలసిందిగా కోరుతున్నాము అంటూ స్పెషల్ రిక్వెస్ట్ హెచ్చరిక జారీ చేసింది. 'మా' సినిమా వాళ్ళ కుటుంబాలకు పరువు నష్టం కలిగించే ట్రోల్ వీడియోలను సైబర్ క్రైమ్ కార్యాలయానికి నివేదించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇప్పటివరకు ఎటువంటి అసభ్యకరమైన వార్తలున్న, మిగతా 2లో..

## హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో విషాదం

అగ్నిప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతి

హైదరాబాద్,జూలై24: హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలోతీవ్ర విషాదం చోటుచేసుకున్నది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జియాగూడలోని వెంకటేశ్వరనగర్ ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృతిచెందారు. అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నీచర్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను మార్పాలనుకునేలోపే పై అంతస్తులకు వ్యాపించాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. పై అంతస్తుల్లో మిగతా 2లో..

# సంపాదకీయం

## తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామీ ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

మొదటిపేజీ తరువాయి..

కారణాలు ఏంటీ? అన్నప్పుడు లేదండీ అన్నారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం వచ్చి ఎనిమిదో నెల జరుగుతున్నది. ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి.. నియమితరోజు ప్రకటించడం అవుతుందా? అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన పక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారు. ఎనిమిది నెలల సమయం సరిపోదా?' అంటూ ప్రశ్నించారు. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి.. విస్తరిస్తాం. అధునాతమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తాం' అని మేనిఫెస్టోలో చెప్పారు. విషయాల్లోకి వెళ్లకుండా మంత్రిని సూటిగా ప్రశ్నించ దలచుకున్నాను. మంత్రి ఎప్పటిలోగా అపాయింటెడ్ డే ప్రకటిస్తారు ? ఏ రోజు నుంచి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు ? పరిశీలనలో ఉంది.. చూస్తాం.. చేస్తామని కాలయాపన చేయడం కాదు. ఖచ్చితమైన తేదీని ఈ సభ ద్వారా ఆర్టీసీ కార్మికులకు చెప్పాలని మంత్రిని కోరుతున్న. యూనియన్ పునరుద్ధరిస్తామని మీరు హామీ ఇచ్చారు. యూనియన్ పునరుద్ధరణ ఎప్పటిలోగా చేస్తారు ? మాకున్న సమాచారం ఏందంటే ప్రభుత్వం నుంచి యూనియన్‌ను పునరుద్ధరించేది లేదని ఉత్తర్వులు ఇచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఉత్తర్వులు ఇచ్చారా? లేదా? ఇవ్వకపోతే ఎప్పటిలోగా యూనియన్‌ను పునరుద్ధరిస్తారు' అంటూ నిలదీశారు. ఆర్టీసీలో చనిపోయిన కార్మికులకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగం ఇచ్చేవాళ్లం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పర్మినెంట్ ఉద్యోగం అనే నిబంధన తీసివేసి.. మరో స్కీమ్‌ను పెట్టి కేవలం రూ.15వేల జీతం ఇచ్చి మూడేళ్లు పని చేస్తే అప్పుడు పర్మినెంట్ చేస్తామని చనిపోయిన కార్మికులకు మీ ప్రభుత్వం అన్యాయం చేసినమాట వాస్తవమా? ఇది ఎందుకు తెచ్చారు ? గత ప్రభుత్వంలాగా చనిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే రెగ్యులర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రి నె÷-లకెస్ రోడ్‌లో మా ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిన బస్సులు వస్తే జెండా ఊపారు సంతోషం. ప్రభుత్వం నిరంతర పక్రియ. అయితే, జెండా ఊపిన సందర్భంగా కార్మికులకు రూ.300కోట్ల చెక్కును సీఎం చూపించారు. ఇగో కార్మికులకు పీఆర్సీ బకాయిలు విడుదల చేస్తామని చెక్కు చూపారు. పాపం మంత్రి సీఎం వెళ్లిపోయాక డమ్మీ చెక్కులు కార్మికులు ఇచ్చి ఫొటోలు దిగారు. ఈ చెక్కులు ఫిబ్రవరి 10, 2024 రోజున ఇచ్చారు. మనం ఇవాళ జూలై నెలలో ఉన్నాం. దాదాపు ఐదునెలలైనా నెక్లెస్‌రోడ్ నుంచి ఆ చెక్కు బస్ భవన్‌కు చేరలేదు. ఆ చెక్కు ఎప్పుడు చేరుతుంది ? ఎప్పుడు ఇస్తరు చెప్పాలని కోరుతున్నా'నన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారని.. కొత్త ఉద్యోగులను ఎప్పుడు నియమిస్తారని మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రశించారు.

# కేసీఆర్ పోరాటం.. రామాయణమంత

మొదటిపేజీ తరువాయి..

వారి మెడలు వంచే బాధ్యత.. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీగా.. తెలంగాణ గడ్డపై పుట్టిన పార్టీగా బీఆర్ఎస్‌దేననే మాట గుర్తు చేస్తున్నాను. కేసీఆర్ పోరాట పటిమ.. చేసిన కార్యక్రమాలు చెప్పాల్సి వస్తే.. పదేళ్లు కేంద్రంపై చేసిన ప్రయత్నాలు చెప్పాల్సి వస్తే రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకంటే భారతమంతా అంత కథ ఉన్నది. తప్పకుండా తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉన్నదని భావిస్తున్నాం' అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డదో లేదో.. సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయకముందే తెలంగాణలోని ఏడుమండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఆనాడు పోలవరం ముంపులో ఆంధ్రాలో కలిపితే మొట్టమొదటిగా స్పందించింది.. రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చింది.. ఆ నాటి మా పార్టీయే. ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా కొట్లాడింది మేమే. 2014, సెప్టెంబర్ 7న కేసీఆర్ ప్రధానిని కలిసి తెలంగాణ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వండి.. హోదా ఇవ్వండని కోరారు. ఒకసారి కాదు 1.15లక్షల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాలని సీఎంగా కేసీఆర్ ఆ నాడు 2016 ఫిబ్రవరి 12లో కోరారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కలిశాం. ఒక్కసారి కాదు.. ఎక్కని కొండ లేదు.. మొక్కని బండలేదు అన్నట్లు ప్రతి ప్రాజెక్టు విషయంలో కేంద్రం వద్దకు పలుసార్లు పోయాం. కొన్ని సాధించాం.. కొన్ని సాధించలేకపోయాం. రకరకాల ప్రయత్నాలు చేశాం. వివక్షపూరిత వ్యవహారం చేసినప్పుడు సీఏఏ, ఎన్‌పీఏ, ఎన్ఆర్‌సీలాంటి విషయాల్లో తెలంగాణ శాసనభలో తీర్మానాలు ప్రవేశపెట్టి పాస్ చేసి కేంద్రానికి నిరసన తెలిపాం. విద్యుత్ చట్టం తెచ్చి మోటార్లకు మీటర్లు పెట్టాల్సిందేనని మెడపై కత్తిపెడితే దాన్ని వ్యతిరేకిస్తూ సభలో తీర్మానం చేశాం. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ విషయంలో నిరసన తెలిపాం. ఈ సందర్భంగా ప్రసంగానికి భట్టి విక్రమార్క అడ్డు తగిలారు. దీనికి స్పందిస్తూ వివక్ష ఇవాల్సింది కాదు పదేళ్లది' అన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నా లెక్కలేదు. ఓబీసీ గణన కావాలని స్టేట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆఖరికి కేంద్రం రైతుచట్టాలు రైతులకు వ్యతిరేకంగా చేస్తే పార్లమెంట్‌లో నిరసన తెలిపాం. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే మీకెందుకు ఇబ్బంది ? ఏం చెప్పాలో పంపండి. మాట్లాడుతాం. ఏం మాట్లాడాలో మీరే చెబుతారా? ఇది టూమచ్. నేను సీనియర్ సభ్యుడిని. ఐదుసార్లు గెలిచివచ్చాను. ఏం మాట్లాడాలో తెలుసు. హౌస్‌లో ఎలా ఉండాలో తెలుసు. ఈ రకంగా డిక్టేట్ చేయడం సరికాదు. మా పార్టీ పరంగా గతపదేళ్లు ప్రభుత్వంలో కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటే మొత్తం కేబినెట్ సీఎంతో సహా.. నూకలు తినండి అంటే ఢిల్లీలో ధర్నా చేసి వచ్చిన వాళ్లం. మాకు ఏం కొత్తకాదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది టీఆర్ఎస్ ఎంపీలు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలో ఇక్కడ మాత్రమే కాకుండా ఢిల్లీలో నిరసన తెలిపింది మా ఎంపీలే'నన్నారు. కంటోన్మెంట్ విషయంలో కేంద్రం ఇబ్బందిపెడుతుంటే వాటిని లేవనెత్తింది మేమే. కోటి ఆశలతో ఏర్పడిన ఈ రాష్ట్రంలో కేంద్ర బడ్జెట్‌లో నిన్న అన్యాయం జరిగింది. రేవంత్‌రెడ్డి చిన్న వయసులోనే సీఎం అయ్యారు. కష్టపడి వచ్చారు. సంతోషం. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు. ఉత్సాహంగా చాలా ఉత్సాహంగా ప్రధానిని, కేంద్రమంత్రులను కలిశారు. కలిసి ఎన్నో విజ్ఞాపనలు చేశారు. మేం ఇచ్చినట్లే మీరు రేవంత్‌రెడ్డి వినపత్రాలు ఇచ్చారు. కానీ, న్యాయం మీకు జరుగలేదు. మేం మొదటి చెప్పేది అదే. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ చెప్పేవారు. యాచిస్తే రాదు తెలంగాణ.. శాసిస్తే తెలంగాణ వస్తది చెప్పేవారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలి. ఆనాడు సహకారం అందించినా,.. సమరం సాగించినా తెలంగాణ ప్రయోజనాలకే. ఏ రకమైన



లాలూచి.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజీపడలేదు. ఏడుమండలాలు గుంజుకున్నప్పుడు నిరసించింది మేమే.. నిరసన తెలిపింది మేమే. పదేళ్లలో ఐదేళ్లు కేంద్రంలో ఎంపీగా ఉన్నారు. ఒక్కరోజు గొంతు విప్పారా? తెలంగాణ రాష్ట్రం రావాల్సిన హక్కుల గురించి పార్లమెంట్‌లో ప్రసంగించారా? అంటూ నిలదీశారు. కేటీఆర్ ప్రసంగానికి స్పీకర్ మాట్లాడుతూ.. తీర్మానంపై మాట్లాడాలని సూచించగా.. తీర్మానం ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. నోటిమాటలతో తీర్మానాలు కావాన్నారు. చర్చపై మాట్లాడుతున్నాం. మీరు రాసిస్తే అదే చదువుతా. చర్చలో పాల్గొని మాట్లాడున్నాం. హైకోర్టు విభజన కూడా పోరాటాలతోనే సాధించాం. కృష్ణా జలాల విషయంలో ట్రిబ్యునల్ తేల్చాలని.. రెఫర్ చేయాలంటే పదేళ్ల వెంటపడితే.. చివరకు కేసీఆర్ గట్టిగా నిలదీస్తే మొన్న ట్రిబ్యునల్‌కు రెఫర్ చేశారు. మేం సాధించిన అతిపెద్ద విజయం. అందుకే శాసించి సాధించుకోవాలి తప్పా.. యాచిస్తే కేంద్రం లొంగదు' అన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిం దన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.

ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తాము ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఎ÷-లోర్ లీడర్ గా పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 2 వరకు కొనసాగనున్నాయి.

ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ముందుగా 31 వరకే జరపాలనుకున్నా, అనేక అంశాలు చర్చించాల్సి ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గురువారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈనెల 26న అసెంబ్లీకి సెలవు, 27న బడ్జెట్ పద్దుపై చర్చ జరగనుంది. 28న ఆదివారం సెలవు ఉంటుంది. 29, 30 తేదీల్లో వివిధ బిల్లులు ప్రవేశపెట్టనున్నారు. 31న ద్రవ్యవినిమయ బిల్లు సభ ముందుకు తీసుకురానున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లో వివిధ బిల్లులు ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ శాసన మండలిలో సాగునీటి ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడారు. 'తుమ్మిడహట్టి వద్దే ప్రాజెక్టు కట్టాలి. అప్పుడే ప్రాణహిత నది నుంచి పుష్కలంగా నీళ్లు అందుతాయి. ప్రాజెక్టుకు బ్జడెట్‌లో రూ.5 వేలకోట్లు కేటాయించాలి' అని కోరారు. గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉందని మరో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇది పూర్తయితే ఆలేరు ప్రాంతానికి లాభం చేకూరుతుందని.. ఈ బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి

మొదటిపేజీ తరువాయి..

జీఎస్టీ పరిహారం కింద రూ.7వేల కోట్లు అందజేశాం. జాతీయ రహదారుల కోసం రూ.1.10లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటికే రూ.వేల కోట్లతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కోసం రూ.700 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం రూ.1,248 కోట్లు కేటాయించింది'అని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తాను ఎంపీ పదవిలో ఉండాలనేది సికింద్రాబాద్ ప్రజల నిర్ణయమని.. తాను పదవిలో ఉండాలా లేదా అనేది తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారన్నారు. రేవంత్ రెడ్డి తనకు పదవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తన చివరి శ్వాస వరకు కమలం జెండా పట్టుకుంటానని..



బీజేపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. తాను ఎవరికీ బానిసను కాదని.. వ్యక్తుల కోసం తాను రాజకీయం చేయడం లేదన్నారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతానికి మాత్రమే తాను బానిసనని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్‌లా తాను సోనియాగాంధీ బానిసను కాదని.. చివరి వరకు బీజేపీ జెండానే పట్టుకుంటానని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్.. కుర్చీ బచావో బ్జడెట్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. కుర్చీ బచావో అనేది కాంగ్రెస్ నైజమని.. కుర్చీని కాపాడుకోవడం కోసం రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రేవంత్ తనకు సుద్దులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి ఎన్నో విధాలా సాయం చేస్తోందని.. భవిష్యత్తులోనూ సాయం కొనసాగుతుందన్నారు. కనీస అవగాహన లేకుండా బడ్జెట్‌లో తెలంగాణకు ఏమి లేదంటే కేందప్రభుత్వాన్ని తిట్టడం సరికాదన్నారు. కేంద్రాన్ని తిట్టడానికి అసెంబ్లీని కేంద్రంగా చేసుకున్నారని ఆరోపించారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా చేస్తామని చెప్పడానికి రేవంత్‌కు నోరు ఎలా వచ్చిందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఢిల్లీకి రాగానే చెక్కులు రాసిస్తారా అన్నారు. దీక్ష చేసినంత మాత్రాన తెలంగాణకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. తెలంగాణలో సైనిక్ స్కూల్ రాకపోవడానికి కారణం ఎవరో రేవంత్ రెడ్డినే చెప్పాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి అడుగుతున్నారని.. అక్కడ ఐరన్ ఓర్ సరిగ్గాలేదన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎందుకు పెట్టలేదో కేసీఆర్‌ను ఎప్పుడైనా అడిగారా అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోదీ భూముల వ్యాపారం చేయడం లేదని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కిషణ్ రెడ్డి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. దేశంలో ఏ బొగ్గుగనినీ ప్రైవేటుపరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు.ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే..

మొదటిపేజీ తరువాయి..

అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బ్జడెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## కొరడా ఝుళిపిస్తున్న 'మా '

మొదటిపేజీ తరువాయి..

ఫొటోస్ ఉన్న దయచేసి వెంటనే మీ ఛానెల్‌లు మరియు ప్లా÷ల్‌ల నుండి ఆ కంటెంట్‌ను తీసివేయండి' అంటూ ట్విట్టర్ దీ ద్వారా పోస్ట్ చేసింది. ఇకపోతే తాజాగా మా రద్దు చేసిన ఛానళ్లలో 'బ్రహ్మి ట్రోల్స్ 3.0', 'టీకే క్రియేషన్స్', 'డాక్టర్ ట్రోల్స్', 'ట్రోలింగ్ పోరడు', 'అప్‌డేట్ ట్రోల్స్' వంటివి రద్దు చేయబడిన యూట్యూబ్ ఛానల్స్ జాబితాలో ఉన్నాయి. ఇటీవలే నటీనటులపై ట్రోలింగ్ చేస్తున్న యూట్యూబర్లపై మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు చేసింది. అసోసియేషన్ తరపున శివబాలాజీ, రాజీవ్ కనకాల, సీనియర్ నటుడు శివకృష్ణలు డీజీపీని కలిసి తమ ఫిర్యాదును అందజేశారు. 'అణచివేత మొదలైంది. నటీనటులు, వారి కుటుంబాలు మరియు వ్యక్తిగత దాడుల గురించి అవమానకరమైన వ్యాఖ్యలను పోస్ట్ చేసినందుకు..పలు యూట్యూబ్ ఛానెల్‌లు రద్దు చేయబడ్డాయి.ఇది ప్రారంభం మాత్రమే.భవిష్యత్‌లో ఇలాంటి ఛానళ్లపై చర్యలు కొనసాగుతాయని' ఎక్స్‌వేదికగా మా ఇదివరకే పోస్ట్ చేసింది.

## హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో విషాదం


మొదటిపేజీ తరువాయి..

చిక్కుకుపోయిన ఏడు కుటుంబాల వారిని రక్షించారు. అయితే రెండో సఅంతస్తులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసలు ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పదేండ్ల బాలిక శివప్రియ మరణించగా, మరికొద్ది సేపటికే ఆమె తండ్రి శ్రీనివాస్ కూడా మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు

ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే..

మొదటిపేజీ తరువాయి..

అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బ్జడెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.



## పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలి

### సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు డిమాండ్

కొమరం భీమ్ జూలై 24 ప్రజా జ్యోతి

కొమురం భీం జిల్లా లోని సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రైతుల కోసం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేలు నష్టపరిహారం చెల్లించాలని శాసనసభలోని మీడియా పాయింట్ వద్ద సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు శాసనసభలో వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించిన తరువాత మాట్లాడుతూ ప్రాణహిత మరియు గోదావరి పరివాహక ప్రాంతంలోని కొమురం భీమ్ ఆసిఫాబాద్ మంచిర్యాల భూపాలపల్లి ములుగు ఖమ్మం



భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాలలో వరదల వలన తీవ్రంగా పంట నష్టం జరిగిందని, ఎకరానికి రూ.20 వేలు పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది వరదల వల్లన కూలిన బ్రిడ్జిలు మరియు రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు ఉచితంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధనపాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు.

## గోడ పత్రులు ఆవిష్కరించిన యూనియన్ సభ్యులు

ఆసిఫాబాద్ జూలై 24(ప్రజాజ్యోతి)

ఈనెల 26,27,28 తేదీలలో కె.బి.ఆర్ కన్వెన్షన్ హాల్లో ఎల్.బి.నగర్ హైదరాబాదులో జరిగే ఫోటోగ్రాఫర్ల ఎక్స్పో ట్రేడ్ షో ను విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ వాంకిడి ఫోటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో గోడపత్రాలు ఆవిష్కరించిన యూనియన్ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలో భాగంగాకొత్త వరవడికి నాది పలుకుతూ పలు రకాల టెక్నీషియన్లు,



కెమెరాలు ప్రదర్శనలో పెడతారని, ఫోటో వీడియో గ్రాఫర్లకు కావలసిన అన్ని రకాల పరికరాలు దొరుకుతాయని, ప్రత్యేకంగా వాటి కొరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, ఒక రకమైన ఫోటోగ్రాఫర్లకు జాతర వంటి మహా కార్యక్రమం అన్నారు. భారీ సంఖ్యలో పాల్గొని రాష్ట్ర కమిటీ ఇచ్చే సందేశాన్ని తెలుసుకొని ఫోటోగ్రాఫర్ల మనుగడకై పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సమీర్ కోశాధికారి నీలి సతీష్ ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షుడు వావిలాల రాజు సభ్యులు వివేక్ రాజశేఖర్, అనిల్ లలిత్ అజయ్ సభ్యులు పాల్గొన్నారు...

## బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆదరి రమేష్

బెల్లంపల్లి,జూలై 24(ప్రజా జ్యోతి)


కేంద్ర ప్రభుత్వం మంగళవారం రోజు లోక్ సభ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి నిధులు తీసుకురాని బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ మండల పార్టీ పక్షాన ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ తన పదవిని కాపాడుకునేందుకే ఆంధ్రప్రదేశ్ కు



15 వేల కోట్లు బీహార్ కు 26 వేల కోట్లు కేటాయించి తెలంగాణకు మొండిచేయి చూపారని అన్నారు. విభజన చట్టంలో ఉన్న ఏ అంశానికి కూడా నిధులు కేటాయించ లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చినా కూడా తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమని దీనికి నిరసనగా బడ్జెట్ ప్రతులను ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదరి శ్రీనివాస్ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగల రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆదరి రమేష్ బిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సుంచు కుమారస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రవి నాయకులు బోడ బాలరాజు ఉల్లాల స్వామి మర్మాటి వినోద్ గడ్డం సంతు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలను గుర్తు చేసిన ఎస్సై..

మందమర్రి , జూలై 24 ( ప్రజాజ్యోతి ) : ట్రాఫిక్ నిబంధనలు పాటించని పలువురు వాహనదారులతో వినూత్న కార్యక్రమాన్ని పట్టణ ఎస్సై రాజశేఖర్ బుధవారం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద వాహనాలు నడిపేవారి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించినట్లు, మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలు పాటించని వాహనదారులను గుర్తించి వారితో సామాజిక బాధ్యతగా ఫ్ల కార్డులతో ఇతర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని అన్నారు.

## ఆదివాసీ జాతులకు అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేద్దాం

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ జూలై 24 (ప్రజాజ్యోతి)

ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి, ఆదివాసి



నాయకులతో కలిసి గోండ్వానా పంచాయితీ రాయి సెంటర్, సర్ మెడిలు, ఉపమెడిలు,ఆదివాసి కుల సంఘ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్య, వైద్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగిందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస మౌలిక వసతులు కల్పించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఆదివాసి గ్రామాలకు మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు మారుమూల గ్రామాలను జిల్లా కేంద్రానికి అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఆదివాసి నాయకులు కుల పెద్దలు ఆదివాసి గ్రామాలలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని అన్ని రంగాలలో ప్రజలను చైతన్యం చేసే విధంగా ఆదివాసి నాయకులు కృషి చేయాలని అన్నారు ప్రస్తుతం భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు



ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆదివాసీ నాయకుల పాత్ర కీలకమైనదని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలు, పోడు భూములపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరిపేందుకు ఆదివాసి నాయకులు కుల పెద్దల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో అభివృద్ధి కొరకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామాలలో విద్య, వైద్యం అందించడంతో పాటు భూ సమస్యలు, పోడు భూములు, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ అధికారులు ఆదివాసి నాయకులు సిడాం అర్జు కుర్సింగ మోతిరామ్ మడావి గుణవంతరావు ఆత్రం భీమ్ రావు పెందూరు సుధాకర్ పోచయ్య కుల సంఘాల నాయకులు సర్ మెడీలు తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా బీసీ సంక్షేమ అధికారి పై చర్యలు తీసుకోవాలి

### బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ కుమార్

ఆసిఫాబాద్ జూలై 24(ప్రజాజ్యోతి)

ఆసిఫాబాద్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ అనేక అవకతవకలకు పాల్పడుతున్న జిల్లా బీసీ సంక్షేమ అధికారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఆవిడపు ప్రణయ్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా బి,సి సంక్షేమ అధికారి గత 3 ,4 సంవత్సరాలుగా అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం అందరికి తెలిసినదేనని బి సి బంధు పథకంలో జరిగిన అవకతవకలు జరిగిన విదితమే ఐనప్పటికీ సరైన విచారణ జరగలేదు అని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని కాబట్టి మీరు బి సి బంధు విషయంలో పునర్విచారణ జరిపించాలని మనవి చేశామన్నారు అదేవిధంగా జిల్లాలోని కొన్ని బి సి సంక్షేమ హాస్టళ్లకు పక్క భవనాలు లేక,అద్దె బవనాలలో ఉంటున్నప్పటికీ సరిపడా సిబ్బంది లేక హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలకు గురవుతున్నారని అదేవిధంగా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో పని చేస్తున్న సిబ్బంది రాకపోతే ఆయా వర్డెన్స్ ఆప్సెంట్ రిపోర్టు ఇచ్చినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని హాస్టళ్లలో సిబ్బందిని ఎలాంటి డిప్టేషన్ ఆర్డర్స్ లేకుండా నోటి మాట ద్వారా పంపిస్తున్నారని అంటే వారి దగ్గర ఏమి ఆశించి వారికి అనుకులమైన పని ప్రదేశానికి పంపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు

జిల్లాలోని హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇలా చెప్పుకుంటా పోతే అనేక అంశాలు ఉన్నవి కావున సమగ్ర విచారణ జరిపి బి సి సంక్షేమ జిల్లా అధికారి పై కఠిన చర్యలు తీసుకోగలరని మనవి చేశామన్నారు అదే విధంగా బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ ల తో ఒకసారి సమావేశం నిర్వహిస్తే సంక్షేమ హాస్టల్ ల



సమస్యలు తెసలుస్తాయని కోరడం జరిగిందన్నారు ప్రణయ్ వెంట బీసీ యువజన సంఘం నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ, సామజిక కార్యకర్త కల్లూరి ప్రశాంత్ ఉన్నారు..

## కుటుంబానికి అండగా నిలవాలి- ఏ.మనోహర్, సవిత

మందమర్రి , జూలై 24 ( ప్రజాజ్యోతి ) :

సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులను స్థానిక %జ.జు =% క్లబ్ వేదికగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, ఏరియా సేవ అధ్యక్షురాలు ఏ.సవిత మనోహర్ దంపతులు సమక్షంలో రాత పరీక్ష నిర్వహించి కోర్సులను ప్రారంభించినారు. 2024-25 సంవత్సరాన్నికి 246 మంది టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ మరియు కంప్యూటర్ (డి సి ఏ) కోర్సులకు ఎంపికయ్యారు. గతంలో శిక్షణ పొందిన సుమారు 187 మంది మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ



సందర్భంగా జిఎం మనోహర్, సేవ అధ్యక్షురాలు ఏ.సవిత మనోహర్ దంపతులు మాట్లాడుతూ శిక్షణ పొందిన అనంతరం స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఆధునిక యుగంలో సాంకేతికంగా అనేక కార్యక్రమాలకు సింగరేణి శ్రీకారం చుట్టిందని అన్నారు. మహిళలు, యువతులు, యువకులు ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉ పాధి సంపాదించుకొని కుటుంబాలకు మార్గదర్శకంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, డివైపిఎం ఆసిఫ్, జె.అనసూయ రీజినల్ ఆఫీసర్ ఖాది మరియు విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్, సింగ రేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ్ డి.ఓ నరేష్ మరియు మందమర్రి సేవా సమితి ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి

ఆసిఫాబాద్ జూలై 24 (ప్రజాజ్యోతి)

ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా గ్రామీణ




అభివృద్ధి అధికారి సురేందర్ డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు దరఖాస్తుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ నిర్వహణలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పరిశీలన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉప తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్...గోస

**-బతుకులు చిన్నయి.. సమస్యలు పెద్దయి..**
**-ప్రభుత్వాల లక్షల కోట్ల బడ్జెట్లు నిరుద్యోగ యువత ఉపాధిపై పాలకుల చిన్న చూపు ఇంకెన్నాళ్లు?**
**-నిరుద్యోగ యువతకు ఉపాధి లేక గల్ఫ్ దేశాల పయనం**
**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్టింపేది?**
**-పచ్చని అడవుల జిల్లా నుండి పల్లెల యువత ఉపాధి కోసం గల్ఫ్ దేశాల బాట**
**-గల్ఫ్ కార్మికుల గోస పై ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు?**
**-గల్ఫ్ కార్మికుల సంక్షేమా బోర్డు పాలకులు అమలుపరిచేనా?**

బోథ్, జూలై 24 ( ప్రజా జ్యోతి)

ఇది పరిస్థితి

ఒకప్పుడు తెలంగాణ పల్లెల్లోని ప్రజల జీవన ఉపాధి




మార్గాలు బొంబాయి,భివండి,సూరత్, లాంటి పట్టణాలు కార్మికుల ఉపాధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచాయి. కాల క్రమంలో ఈ పట్టణాలలో యాంత్రికీకరణ అభివృద్ధి జరిగి కార్మికుల ఉపాధి కరువై పట్టెడు పచ్చటి మెతుకుల కోసం బతుకు జీవుడా అంటూ, ఎన్నో వనరులు ఉన్న పచ్చని అడవుల ఆదిలాబాద్ జిల్లా నుండి పల్లెల యువత పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం ఎడారి దేశాల వైపు పయనిస్తున్నారు.

గ్రామీణ యువత గల్ఫ్ కు వలస..

ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నిర్మల్ చుట్టుపక్కల గ్రామాల యువత ఉపాధి కోసం ఎడారి దేశాలైన సౌదీ అరేబియా, మస్కట్ దుబాయ్, బెహరన్, మలేషియా లాంటి దేశాలకు ఉ పాధి నిమిత్తం అధికంగా వలసలు నిర్మల్ ప్రాంత చుట్టుపక్కల కనిపిస్తాయి. కానీ నేడు ఈ సంస్కృతి అదిలాబాద్ జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమైన బోథ్ చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా పాకి కొనసాగుతున్నది.

నిరుద్యోగ యువత ముందే వెనుకబడిన ప్రాంతం ఉ పాధి అవకాశాలు తక్కువ భూ వ్యవసాయ చిన్న కమతాలు భూమి లేని నిరుపేదలు అభివృద్ధికి నోచుకోకపోవడం నిరుద్యోగం విద్యాపరంగా వెనుకబాటుతనం.

పాక్షిక నైపుణ్య కార్మికులుగా భవన నిర్మాణ రంగాలలో పనిచేయడానికి ప్రాంతం నుండి వలసలు ప్రస్తుత తరుణంలో అధికంగా కొనసాగుతున్నాయి.

దిగువ మధ్యతరగతి కుటుంబాలు సరైన ఉపాధి అవకాశాలు లేక ఆధునిక వ్యవసాయ యాంత్రికరణ నీటిపారుదల సౌకర్యాల కొరత చేతినిండా పని లేకపోవడం. కుటుంబ బాధ్యతలు తమ పిల్లల భవిష్యత్తు చదువులకై, తమ పిల్లల పెళ్లిళ్ల, తమ సొంత ఇళ్ల నిర్మాణ నిమిత్తం,

ఆర్థిక భారం అధికమై పరిస్థితులు అనుకూలించక నేడు పేద మధ్యతరగతి కుటుంబీకుల యువత ఎడారి దేశాలకు కోకోల్లలుగా బయలుదేరుతున్నారు.


అతివృష్టి అనావృష్టి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఎడారి దేశాలకు ప్రయాణం. 1980 సంవత్సరం నుండి భారతదేశం నుండి గలుపు దేశాలకు వలసలని మొదలయ్యాయి. భారతదేశవ్యాప్తంగా 90 లక్షలు, తెలంగాణ వ్యాప్తంగా 15 లక్షలు, అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నుండి 15-20 వేలమంది ఉ పాధి నిమిత్తం వలస కార్మికులుగా గల్ఫ్ దేశాలకు పయనమయ్యారు. దినదిన అభివృద్ధి చెందుతున్న దేశ జనాభా ఈ జనాభాకు సరిపడా ఉపాధి అవకాశాలు లేకపోవడం.

కార్పొరేట్ వ్యవస్థ, వ్యవసాయ పరిశ్రమల్లో యాంత్రికీకరణ గల్ఫ్ పయనానికి దారితీస్తున్నాయి.

గల్ఫ్ కార్మికుల గోస...

విదేశాలకు వెళ్లడానికి పాస్పోర్ట్ కు దరఖాస్తు చేసుకున్న మొదలు అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతూనే ఉ న్నాయి. వీసా పొందడం టికెట్ కొనుగోలు, విదేశాలకు ప్రయాణం అక్కడికి చేరుకున్న తర్వాత వివిధ సమస్యలతో వలస కార్మికులు నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే అక్కడి భాష తెలియక, నిరక్షరాస్యత వల్ల, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు, వివాదాలు, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యాల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. అక్కడి వాతావరణం సరిపడక పోవడం. ఆహారం సరిగ్గా లేకపోవడం, అధిక పని గంటలు, మానసిక ఒత్తిడితో గుండె మెదడు లాంటి సంబంధిత వ్యాధుల బారినపడి పలువురు మరణిస్తున్నారు. గల్ఫ్ కు వెళ్తున్న వ్యక్తులకు అవసరమైన ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం

ఎక్కువమంది కూలీలుగా కార్మికులుగా పనులు



చేస్తున్నారు.

జీవనశైలి, చట్టాలను తెలియకపోవడంతో న్యాయపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఏజెంట్లు మోసాలు ఒకవైపు అక్కడ పాస్పోర్ట్ తమ స్వాధీనంలో ఉంచుకొని వారు పెట్టే చిత్రహింసలు మరోవైపు. దీనితో మానసిక వేదనకు గురవుతున్న కార్మికులు

ప్రభుత్వాలు ఉపాధి మార్గాలు చూపేనా!

మానవనరులు పుష్కలం వారికి సరిపడా ఉపాధి అవకాశాలే తక్కువ ప్రభుత్వాలు ఒకసారి దృష్టి చారించి పేద నిరుద్యోగ యువకులకు తమ చదువుగ్గ సామర్థ్యం మేర ఉద్యోగ అవకాశాలు కల్పించి అటువంటి కుటుంబాల వారిని ఆదుకోవాలి. ఉపాధి నిమిత్తం యువతకు చిన్న తరహా పరిశ్రమలను చిన్న వ్యాపార రంగాలను ప్రోత్సహించి ప్రభుత్వాలు ఆర్థిక తోడ్పాటు అందించి ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే కొంతమేర జీవనోపాధిని కల్పించి వారి బాటకు పాటుపడ్డట్లయితే వలసలను అరికట్టే అవకాశం ఉండవచ్చు. దాంతో పాటుగా

వ్యవసాయ పాడి పరిశ్రమల రంగాల అభివృద్ధితో పాటుగా యువతకు సాంకేతిక శిక్షణ నైపుణ్య అభివృద్ధికి పాటుపడే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

అటువంటి అప్పుడు ఉపాధి అవకాశాలు సృష్టించిన వారు అవుతారు.

గల్ఫ్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వాలు నెరవేర్చాలి?

కేంద్ర ప్రభుత్వం 5 వేల కోట్లు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కేటాయింపులు చేయాలని కార్మికులు నాయకులు డిమాండ్.

అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్ సమావేశాల్లో ఈ కార్మికుల సంక్షేమం కోసం 500 కోట్లను కూడా కేటాయించాలి. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో విజ్ఞప్తులను వినతి పత్రం అందించిన కార్మిక నాయకులు.

ముఖ్యంగా గల్ఫ్ దేశాలలో మరణించిన వలస కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, ప్రకటించాలని కోరుతున్నాయి. దీనితో అక్కడి వలస కార్మికులు మరణించినట్లయితే త్వరగా స్వదేశానికి తీసుకువచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. చట్టపరమైన ఇబ్బందులు లేకుండా భారత ఎంబసీ కార్యాలయం పనిచేయాలని కోరుతున్నాయి.

కేరళ , పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో అమలవుతున్న గల్ఫ్ సంక్షేమ బోర్డు లాంటి పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కార్మిక నాయకులు కోరుతున్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కోసం పాటుపడి ఆదుకోవాలని ప్రభుత్వాలను కోరుతున్నారు.

**స్వదేశ్ పరికిపండ్ల ప్రవాసీ మిత్ర కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ**



గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్లో ఎటువంటి నిధులను కేటాయింపులు చేయలేదు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమైనా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 500 కోట్లు కేటాయించి ఆదుకోవాలని సూచించారు. అంతేకాకుండా గల్ఫ్ వలస కార్మికులు మరణించినట్లయితే 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. అలాగే స్వదేశానికి తిరిగి వచ్చిన కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. కేరళ, పంజాబ్ లలో అమలు చేస్తున్న గల్ఫ్ సంక్షేమ బోర్డు లాంటి పథకాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు స్కిల్ డెవలప్మెంట్ సాంకేతిక నైపుణ్య కార్యక్రమాలు అమలు చేసి గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలి.

**షేక్ బంది సాబ్**
**గల్ఫ్ వలస కార్మికుడు నిర్మల్**



దిగువ మధ్యతరగతి కుటుంబం రెక్క ఆడితే డొక్కడేపరిస్థితి, ఉపాధి కోసం దుబాయ్ దేశం వెళ్లి 10సంవత్సరాల పాటు పనిచేసి తిరిగి స్వదేశానికిరావడం జరిగింది. అక్కడి వాతావరణ పరిస్థితులు తట్టుకుంటూ పనిచేయడం చాలా కష్టంతో కూడుకున్నది అని, పని గంటల అధికం శ్రమకు తగ్గ వేతనము లభించక చివరకు ఇండియాకు తిరిగి రావడం జరిగింది. ఇక్కడే చిన్నపాటి స్వయం ఉ పాధితో బతికిడుస్తున్నాం.

# స్పోర్ట్స్ అభివృద్ధిలో జిల్లాకే మొదటి ప్రాధాన్యత

- జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తా..
- దేశానికి క్రీడాకారులను అందించే రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం..
- పెద్దగూడెం నుంచి వనపర్తి వరకు కాంగ్రెస్ కార్యకర్తల భారీ ర్యాలీ

వనపర్తి టౌన్, జులై 24 (ప్రజా జ్యోతి): స్పోర్ట్స్ అభివృద్ధిలో రాష్ట్రంలోనే జిల్లాకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి ఎమ్మెల్యే మేఘా రెడ్డిలు అన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో బుధవారం స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు పెద్దగూడెం మర్రికుంట నుంచి లక్ష్మీ కృష్ణ గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో శివసేనారెడ్డి మాట్లాడుతూ.. గతంలో స్పోర్ట్స్ అభివృద్ధికి ఏ ప్రభుత్వం కేటాయించని నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేటాయించడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్, రాష్ట్రంలోనే ఏకైక హాకీ అకాడమీ కలిగిన వనపర్తి లో రానున్న మూడు నెలల్లో టర్ఫ్ కోర్ట్ ఏర్పాటు చేయడం కోసం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డితో మాట్లాడి మంజూరు చేయించడమే తన ముందు ఉన్న ముఖ్య కర్తవ్యమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం తర్వాత వనపర్తి నియోజకవర్గానికే అధిక ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. స్పోర్ట్స్ అభివృద్ధిలో భాగంగా ప్రతి జిల్లాకు 50 ఎకరాల భూమిని కేటాయించడం జరుగుతుందని, దేశానికి క్రీడాకారులను అందించే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలుపుతామన్నారు. పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తాను వెన్నుదన్నుగా ఉంటానని భరోసా ఇచ్చారు.

బిజెపి ఎంపీలు ధర్నాకు కలిసి రావాలి... ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన మోడీ ప్రభుత్వం పై పోరాటం చేయడానికి రాష్ట్రంలో బిజెపి పార్టీ నుంచి గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ఎంపీలతో కలిసి రావాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేయాలని ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో స్పోర్ట్స్ అభివృద్ధికి 30 నుంచి 40 కోట్ల రూపాయలు విడుదల చేసేలా కృషి చేయాలని శివసేనారెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, ఇటీవలే రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. పదేళ్లు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తలను గుర్తిస్తామని, పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులకు పదవులు నడుచుకుంటూ వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, శంకర్ నాయక్, ధనలక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, వెంకటస్వామి, సతీష్, సత్యశీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 24 (ప్రజా జ్యోతి): మక్తల్ మండల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీస్ లో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు అర్పిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు పి.డి.యస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఆటుపోట్ల మధ్య సిద్ధాంత వైరుధ్యాల మధ్య రాటుదేలిన మనిషి ఎన్నో నిర్బంధాలను బెదిరింపులను ఎన్కౌంటర్లను జైళ్లను ధిక్కరించి ఉద్యమ జెండాను భుజాన



మోసుకొని ఇంట్లో ఉద్యమ నాయకుడు రాయల చంద్రశేఖర్ 68 సంవత్సరాల వయసులో అకాల మరణం పొందడం విషాదకరం బాధాకరం
కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న పిడిఎస్ యు నాయకుడిగా విద్యార్థి నాయకుడిగా జాతీయ విప్లవోద్యమ నాయకుడిగా ఎదిగారు 50 సంవత్సరాల విప్లవ జీవితం ఎంతో గొప్పది ఆచరణీయమైన పార్టీకి కట్టుబడి నిబద్ధతగా పనిచేయడం రాజకీయంగా సిద్ధాంతపరంగా సరైన ప్రజాపంతా కోసం నిలబడ్డ తీరు ఆచరణీయమైనది ఎన్నో ఆటుపోట్లను దాడులను విమర్శలను వేధింపులను ఎదుర్కొని తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్ చంద్రశేఖర్ మరణించడం ఆయన అకాల మరణం విషాదకరం మొత్తం ఆయన జీవితం క్రమశిక్షణతో సాగిన కృషిని మననం చేసుకుందాం విప్లవ కమ్యూనిస్టు నాయకునికి నివాళి అర్పిద్దాం వారు అన్నారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా నాయకులు పంచదేవు పాడు రాజు,వెంకటేష్ మైముద్ వర్కర్ రాజు పార్టీ సబ్ డివిజన్ నాయకులు బుడగ జంగం రాజు పాల్గొన్నారు.

## మర్డర్ కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

–జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

–నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)24 జులై: లి 2014 సంవత్సరానికి సంబంధించిన మర్డర్ కేసులో ముగ్గురు నేరస్తులకు జిల్లా జడ్జి రాజేష్ బాబు జీవిత ఖైదు తో పాటు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.తెలకపల్లి మండలం గడ్డంపల్లి కి



చెందిన 2014 కు మర్డర్ కేసు 86/2014 %ఖ/రా 302,326,=/ఔ% 34 కేసులో ముగ్గురు నిందితులైన %ూ%1 గాల్ రెడ్డి కి 15000,%ూ%2 ఇందిరమ్మ కు 10000,%ూ%3 హరితకు 10000 ఫైన్ తో పాటు జీవిత ఖైదు విధించారు.ఈ కేసులో నిందితులకు జీవిత ఖైదు పడేలా కృషి చేసిన తెలకపల్లి ఎస్సై,కోర్టు కానిస్టేబుల్ స్వామిని ఎస్పీ ప్రశంసించారు.

## వనపర్తిలో ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి టౌన్, జులై 24 (ప్రజా జ్యోతి): కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినం సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంచినారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమంలో రాష్ట్ర



సాధన కోసం కెటిఆర్ ప్రాణాలకు తెగించి ఉద్యమం చేశారని మా భవిష్యత్తు తరాల నాయకుడు ప్రజల సమస్యల ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రభుత్వంపై యుద్ధం చేస్తున్న కెటిఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గ్రంధాలయ మాజీ చైర్మన్ బి లక్ష్మయ్య, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్ బండారు కృష్ణ, నాయకులు ఉగ్గలం తిరుమల్, నీలస్వామి, సూర్యవంశం గిరి, స్టార్ రహీమ్, సునీల్ వాల్మీకి, దేవర్ల నరసింహ, యుగంధర్ రెడ్డి, నందిమల్ల రమేష్, మురళీ సాగర్, నందిమల్ల రవి, కవిత, జోహేబ్, శిరిగిరి మన్నెం,అరీఫ్, పాషా, గొర్ల.బాలయ్య, చంద్రయ్య, అఖిలెందర్, నందిమల్ల సుబ్బు, లోకాజీ, నక్క మహేష్, ఇంతియాజ్, అలీం, టి.శ్రీను, సత్యం, రవి, వజ్రాల రమేష్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జి పనులు పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి

వనపర్తి, జులై 24 (ప్రజా జ్యోతి): మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిబుధవారం చినగుంటపల్లి, అంకూరు మధ్య రహదారిలో నిర్మాణంలో ఉన్న హైలెవల్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సాగునీళ్ళు అందుబాటులోకి వచ్చినాయని అందుకు అనుగుణంగా నీళ్ళ సరఫరా మరియు రవాణా సౌకర్యాలు మెరుగుపడటానికి నియోజకవర్గంలో అనేక హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందన్నారు. అందులో కొన్ని పూర్తి అయినాయి కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయనీ వాటిని వేగంగా పూర్తి చేయుటకు కాంట్రాక్టర్లు కృషి చేయాలని అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, బాలిశ్వర్ రెడ్డి, పురేందర్, చిట్యాల రాము ఉన్నారు.



## విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వారిచే విద్యార్థులకు నోట్ పుస్తకాల వితరణ

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 24 (ప్రజా జ్యోతి): హైదరాబాద్ వారి విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ తరపున బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం చిట్యాల, పసుపుల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 200 మంది ప్రాథమిక స్థాయి విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్సిల్స్, స్లేట్స్, పెన్స్ ను ఫౌండేషన్ ఆర్గనైజర్ వాసుదేవరావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సవితల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు కావలసిన నోటు పుస్తకాలు పెన్సిల్స్ మొదలైనవి అందించినందుకు "విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్" వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఫౌండేషన్ ఆర్గనైజర్ వాసుదేవరావ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మొత్తంలో ఎన్నో స్కూళ్లలో పాఠశాలకు చదువుకునే పిల్లలకు కావలసిన సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పిల్లలు రోజువారీగా బడికి వచ్చి టీచర్లు చెప్పిన పాఠాలు విని బాగా చదువుకోవాలని, పాఠశాలకు ఇంకేమైనా అవసరమైన వసతులు ఉంటే ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మాకు తెలియజేస్తే వాటిని కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విదుర్ కుమార్,రవీందర్ రెడ్డి,వరలక్ష్మి, జ్యోతి లతో పాటు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష్మణ్, నితిన్, విజయ్,



చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేకే ప్రతిపక్ష నాయకుల అపనిందలు..!

- అవసరమున్న ప్రతి రైతుకు మరల బ్యాంకులు రుణాలు అందించాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి, జులై 24 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై అపనిందలు మోపుతున్నారని రైతు రుణమాఫీలో అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ అవుతుందని... ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి బ్యాంకులో రైతులు ఆనందంగా వారి వారి రుణమాఫీ ఖాతాలను పునరుద్ధరించుకుంటున్నారని



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గోపాల్పేట మండలంలోని గ్రామీణ వికాస్ బ్యాంకును సందర్శించి బ్యాంకు వద్ద ఉన్న పలువురు మహిళ రైతులతో ఆయన మాట్లాడారు. వారికి లక్ష రూపాయల రుణమాఫీ అయిందని మహిళ ఎంతో ఆనందంతో ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉచిత బస్ ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం మేఘా రెడ్డి బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు అవసరమున్న వారికి తిరిగి బ్యాంక్ రుణం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు హోం మంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి

- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా మేకల శిల్పారెడ్డి

వనపర్తి టౌన్, జులై 24( ప్రజా జ్యోతి): ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే దిశగా ఆలోచిస్తుందే కానీ బెల్ట్ షాపులను ఎత్తివేసే ఆలోచన చేయడం లేదని ప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేసే వరకు మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగిస్తుందని మహిళా మోర్చా రాష్ట్ర




అధ్యక్షురాలు డా మేకల శిల్పా రెడ్డి అన్నారు.
వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్విఆర్ బ్యాంకెట్ హాల్ లో బుధవారం మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా మేకల శిల్పా రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షులు ఏ. సీతారాములు వారి కుటుంబ సభ్యులు ఏ.కావ్య, ఏ. భవ్య గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డా. మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు హోం శాఖను నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే వ్యవహారాల్లో తలామునకులై ఉన్నాడని మహిళలపై ఏ చిన్న అగాయిత్యం జరిగిన మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తుందని అన్నారు.
అధికారంలోకి వస్తే బెల్టు షాపులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే దిశగా ఆలోచిస్తుంది కానీ బెల్ట్ షాపులను ఎత్తివేసే ఆలోచన చేయడం లేదని ప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేసే వరకు మహిళా మోర్చా ముందుండి పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు నుంచి జాతీయ పార్టీ ఆదేశం మేరకు ప్రతి నాయకురాలు కూడా పోలింగ్ బూత్ లో అత్యధిక సంఖ్యలో మహిళల సభ్యత్వం చేయించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ మహిళల కోసం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ బేటి బచావో బేటి పడావో గర్భిణీలకు పౌష్టికాహార సరఫరా ద్వారా మాతృత్వ మరణాల తగ్గుదల మహిళా ఉద్యోగులకు 24 వారాల ప్రసూతి సెలవులు డ్రోన్ దీదీ యోజన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తదితర సం సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి బిజెపి గెలిచేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. నిన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగే విధంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అనవసర విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని గతంలో తెలంగాణకు ఎన్ని నిధులు నరేంద్ర మోడీ మంజూరు చేశారో కాంగ్రెస్ వారు ఆలోచించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందలేదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి ఎన్.జ్యోతి రమణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.అలివేలు మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు సూగూరు లక్ష్మి అరుణ కవిత పద్మమ్మ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు బండారు కుమారస్వామి పట్టణాధ్యక్షులు బచ్చు రాము ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్ సూగురు రాము పి ఎమ్ రాము విజయ్ రాఘవేందర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం చేపట్టాలి

- ఎమ్మార్పీఎస్ జెండా గద్దేలా నిర్మాణం చేసి జెండా ఆవిష్కరణ చెయ్యాలి
- వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం విహెచ్పిఎస్ చేసే పోరాటంలో భాగస్వామ్యం కావాలి
- మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు

వనపర్తి, జులై 24 (ప్రజా జ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ,




మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కన్వీనర్, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త హాజరై మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అన్ని అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం గ్రామగ్రామాన చేపట్టాలనీ అన్నారు. జెండా గద్దెలు గ్రామగ్రామాన నిర్మించి జెండాలు గ్రామగ్రామాన ఆవిష్కరణ చెయ్యాలని సూచించారు. 30 యేండ్ల వర్గీకరణ పోరాటం చివరి దశకు వచ్చింది. వచ్చే ఆగస్టు నెల ఆఖరి వారంలో సుప్రీం కోర్టు తీర్పు వచ్చే అవకాశం ఉందని కాబట్టి ప్రతి నాయకుడు గ్రామగ్రామాన కమిటీ నిర్మాణాలు బలంగా, సంస్థాగతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జపాగ మాసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్యామ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దండు శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎనముల వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్ మదనాపురం మండల కన్వీనర్ సిరివాటి శ్రీనివాసులు ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామకృష్ణ బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి మొలకలపల్లి పరుశరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గంధం లక్ష్మయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు బండారి విష్ణు ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీంపూర్ గ్రామాన్ని సందర్శించిన ఆదనపు జిల్లా కలెక్టర్ మాయాంక్ మిత్తల్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై 24: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ బుధవారం మద్దూరు మండలంలోని భీంపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు.అలాగే జీపీ రిజిస్టర్లు, నర్సరీ రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుధ్యం నిర్వహించాలని అన్ని రిజిస్టర్లను సక్రమంగా అప్డేట్ చేయాలని పంచాయతీ సెక్రటరీ కి సూచించారు.





## ఐఏఎస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

* దివ్యాంగుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం బాధాకరం
* హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



**కేసముద్రం, జూలై 24(ప్రజాజ్యోతి):** సివిల్ సర్వీసెస్ విభాగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించే వెసులుబాటు గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ పై క్రమశిక్షణ రహిత చర్యలు తీసుకొని తక్షణమే దివ్యాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ జ్ఞానానికి సంబంధించింది ఎంత మాత్రం కాదని దివ్యాంగులలో కూడా ఎంతో గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధి రోహించిన వారు ఉన్నారనే విషయాన్ని ఒక ఐఏఎస్ స్థాయి అధికారిని గుర్తించకపోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు .అదేవి ధంగా రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో మరియు కేంద్ర సర్వీసుల విభాగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్ కోటాను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సివిల్ సర్వీసెస్ క్రమశిక్షణ ఉల్లంఘన లు మరచి వ్యాఖ్యలు చేసిన అధికా రిణి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## బియ్యం వంట సామాగ్రి అందజేత



**కేసముద్రం, జూలై 24 (ప్రజాజ్యోతి):** మండలంలోని కల్వల గ్రామంలో ఇటీవల కత్రోజు సోమయాచారి మృతి చెందారు.విషయాన్ని తెలుసుకున్న నవయువ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ మేరకు 50 కేజీల బియ్యం వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కే. సందీప్, ఎ .శరత్, ఎస్ .చందు, ఎం. ఉపేందర్ ,జి.ఉమేష్ ,డి. ప్రశాంత్ ,ఎం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగనన సాధనకై చలో ఢిల్లీ కార్యక్రమం

* వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బీసీ ప్రజా సంఘం



**వర్ధన్నపేట, జులై 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బిసి ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 6 , 7 తేది లలో బిసి కులగనన సాధనకై చలో ఢిల్లీ కార్యక్రమం. ఓ ,సిటీలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటి స్వప్న బిసి సంఘం రాష్ట్ర నాయకులు వాసం సాంబయ్య రాష్ట్ర కార్యదర్శి సురేష్, చిత్తారి సంజీవకుమార్ ,అవునూరి సతీష్ , గొంగళ్ళ సాంబయ్య, బెజ్జలా కోటి, రవి ,రమేష్, మహిళా నాయకురాళ్ళు మరియు నాయకులు పాల్గొన్నారు...

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు




**వర్ధన్నపేట, జులై 24 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, గుజ్జ గోపాల్ రావు, మండల ఆధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలెందర్ రెడ్డి, కౌన్సిలర్ తోటకురి రాజమణి, సిలువేరు కూమారస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, ఏరుకొండ వేణు గోపాల్ రావు, మండల యూత్ పోనుగోటిచందర్ రావు, దుగ్యాల మాధవరావు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, ఐత ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు...

## కేటీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు

**జనగామ జూలై 24 (ప్రజా జ్యోతి):** కల్వకుంట్ల తారక రామారావు (కేటీర్ ) పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ పట్టణం రైల్వే స్టేషన్ దగ్గర గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సౌడ మహేష్ సుల్తాన్ గోవింద్ రెడ్డి ఫయాజ్ వడ్లకొండ శివ సోషల్ మీడియా కన్వీనర్ సుంగర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..!

* కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చింది
* సంగెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**సంగెం జూలై24(ప్రజాజ్యోతి):** తెలంగాణ పై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని,తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయమంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి అన్నారు.బుధవారం రోజున సంగెం మండల కేంద్రంలో ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాదవరెడ్డి మాట్లాడుతూ...నిన్న జరిగిన బడ్జెట్ సమావేశంలో తెలంగాణ రాష్టానికి గుండుసున్న బడ్జెట్ కేటాయించడం,ఎలక్షన్ సందర్బంగా ఇచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో 8మంది బీజేపీ ఎంపీలు గెలిచినా ఆ మంత్రులు వారికి ఈ రాష్ట్రము తో సంబంధం లేనట్టుగా మౌనంగా వుంటున్నారని అన్నారు. తెలంగాణ ఎంపీలు త్వరగా స్పందించి,బడ్జెట్ తీసుకు రావాలని,లేనిచో రాజీనామా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు,మండల సీనియర్ నాయకులు కందగట్ల నరహరి,మైనార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు సంపత్ రెడ్డి,మెట్టుపల్లి మల్లయ్య,మండల సినియర్ నాయకులు పులి సాంబయ్య,కాగితాల జగన్నాథచారీ,కందిమల్ల శ్రీకాంత్,మాజీ సర్పంచులు కావటి వెంకటయ్య, మాదినేని రాం రెడ్డి,కొంగరి భాస్కర్,సారం గం, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుండేటి శ్రీకర్,ఆ గపాటి రామకృష్ణ,సంగెం గ్రామ యూత్ అధ్యక్షులు గుండేటి రాజేష్,మాజీ మండల అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, గ్రా మ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి కుమార్,బీసీ సెల్ గ్రామ అధ్య క్షులు తాటికొండ శ్రావణ్ కుమార్,కుంటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పెంతల ప్రతాప్,కాట్రపల్లి గ్రామ అధ్యక్షులు ఐలయ్య,మెట్టుపల్లి ప్రవీణ్ గుండేటి ప్రకాష్,భాషిపాక యాకూబ్,జున్న యాకయ్య,రాజు,రమేష్,సదరం చంద్రమొగిలి, సారంగం, తదితరులు పాల్గొన్నారు.

## కోటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



- భవిష్యత్ తెలంగాణ మార్గదర్శి కేటీఆర్
- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ సిటీ, జూలై 24(ప్రజాజ్యోతి)** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బుధవారం నగరంలోని 37,38వ డివిజన్స్ నాయకుల ఆధ్వర్యంలో పడమర కోట చమన్ సెంటర్ లో కేక్ కట్ చేసి పేదలకు పండ్ల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టానికి భవిష్యత్ మార్గదర్శి కేటీఆర్ అని అన్నారు. తెలంగాణ పోరాటం, సాధించుకున్న తెలంగాణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని ఐటీ రంగంలో మంత్రిగా ఎనలేని సేవలు చేసి రాష్ట్రాన్ని ప్రపంచ పఠంలో తెలంగాణను నిలిపారని, అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని అలాగే తెలంగాణ అభివృద్ధిలో కెసిఆర్ మార్గదర్శంలో అగ్రభాగంలో ఉన్నారని రాబోయే కాలంలో తెలంగాణకు, యువతకు, నిరుద్యోగులకు, ప్రజలందరికి అండగా రాష్టానికి మార్గదర్శిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ అధ్యక్షులు విజయ్, 38వ డివిజన్ ముఖ్య నాయకులు గట్టికొప్పుల శ్రీధర్, తోట కుమార్, ప్రేంసాగర్, సారంగపాణి, 37వ డివిజన్ ముఖ్య నాయకులు మేకల ఎల్లయ్య, ధర్మరాజు, ఉమేష్, శ్రీధర్ రెడ్డి, అరుణ్, రమేష్, చందర్, రాజమల్లు, ప్రభాకర్, రాజారామ్, రబ్బానీ, బషీర్, యాదగిరి, రాజన్, మోహిస్, షౌకత్, శ్రీనివాస్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

### శంభునిపేటలో రామన్న జన్మదిన వేడుకలు

నగరంలోని 41,42 వ డివిజన్ ల బిఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో శంభునిపేట జంక్షన్ లో బుధవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్టింగ్, పండ్ల పంపిణి చేసి కెటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొంతం తార మోహన్, పరికి పండ్ల ఈశ్వరయ్య, పాల రంజిత్, మచ్చ సుధాకర్, శంకేసి లింగమూర్తి, శేర్ల మహేందర్, దేవులపల్లి వెంకన్న, గండ్రాతి మల్లికార్జున్, వనం శ్రవణ్ కుమార్, వాటర్ శివ,ఎండీ ఆలీ, అంకాల శ్రీనివాస్, విజయ్, మహిళా అధ్యక్షురాలు ఆవునూరి లక్ష్మి, శంకేసి రాధిక, అడప కవిత, చిట్ల రమ, యాకలక్ష్మి, మచ్చ కవిత మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం




**కేసముద్రం, జూలై 24(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్టానికి బడ్జెట్ కేటాయించకుండా ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మోదీ తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని చెప్పి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో బడ్జెట్ను కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బిజెపి ఎంపీ లలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉన్నారని తెలంగాణకు నిధులను తేవడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంపై వివక్షత తగదన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆశపడ్డారని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం గిరిజన యూనివర్సిటీ కోసం నిధులు కేటాయించకుండా, వాటి ఊసే బడ్జెట్ సమావేశంలో ఎత్తకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ప్రధానమంత్రి మోడీ పలు ఎన్నికల సభల్లో మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణకు అన్ని విధాలుగా బడ్జెట్లో ఆదుకుంటామని గొప్పలు చెప్పి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు మొండి చేయి చూపడం, తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. మోడీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాసరి లింగస్వామి, ద ల్వాయి కిషన్ రావు, లైసెట్టి భాస్కర్, జన్ను రాజేందర్, జూకంటి రవి ,బండి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తారక రాముడి జన్మదిన వేడుకలు



-కేక్ కట్ చేసి, స్వీట్లను, పండ్లను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**మొగుళ్లపల్లి, జూలై24ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మొగుళ్ళపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్య, పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డిల నేతృత్వంలో సిరిసిల్ల ఎమ్మెల్యే..భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రాముడి 48వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రాముడి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లను, పనులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణమయంగా తీర్చిదిద్దేందుకు..తెలంగాణను హైటీరంగం హబ్ గా తీర్చిదిద్దిన ఘనత కల్వకుంట్ల తారక రాముడికే దక్కుతుందన్నారు..ఆ భద్రాద్రి రాముడి దీవెనలతో..ఈ కల్వకుంట్ల తారక రాముడు నిండు నూరేళ్లు..ఆయురా రోగ్యాలతో ఆనందంగా ఉండి..రాబోయే కాలంలో.. రా ష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో కీలక భూమిక పోషించాలని..ఆయన యువ నాయకత్వం భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ప్రజల ఆశీస్సులతో మరెన్నో పదవులను అధిరోహించి..ఉన్నత శిఖరాలకు చేరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూర్నేని రవీందర్ రావు, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, నేర్పటి శ్రీనివాస్, జన్నె రాజు, మహమ్మద్ తాజుద్దీన్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కేటీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు




**రాయపర్తి మండలం జులై 24 ప్రజా జ్యోతి.**తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం పరితపించే శ్రామికుడు, ఐటీలో తెలంగాణను మేటిగా నిలిపిన దార్శనికుడు నవశకానికి దిక్సూచియూత్ ఐకాన్ డైనమిక్ లీడర్ బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ జన్మదినం సందర్బంగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుదవారం రాయపర్తి' బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశి నాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, మండల పార్టీ నాయకులు చిన్నల రాజబాబు, భాషబోయిన సుధాకర్, ఉబ్బని సింహాద్రి, చిల్వేర్ సాయి, నవీన్, ఐత రవి, ఉబ్బని మధు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

* వన మహోత్సవ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే

**భూపాలపల్లి బ్యూరో జూలై 24 (ప్రజా జ్యోతి)** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పి కిరణ్ ఖరే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు ముందుడాలని, ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిర్దేశిత మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఊతం

*యువమోర్చ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీధర్ గౌడ్



**మొగుళ్లపల్లి జూలై 24ప్రజాజ్యోతి:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుందని, యువత నైపుణ్యాభివృద్ధికి దోహద పడుతుందని భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీధర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం అన్ని రంగాల్లో పురోగమించేందుకు మంగళవారం పార్లమెంట్ లో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ దోహద పడు తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి కోసం గతం కంటే మిన్నగా ఏకంగా రూ.2.66 లక్షల కోట్లు కేటాయిం చారన్నారు. ముద్ర రుణాల పరిధిని రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచారని, దీనివల్ల వ్యాపారాలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు

* ఎస్ .ఆర్. ఆర్. అధినేత శ్రీనివాస్ రెడ్డి.

మండలంలోని మైలారం గ్రామంలో పురాతనమైన పెద్దమ్మతల్లి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్.ఆర్.ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి మైలారం గ్రామం ముదిరాజులు అడగడం జరిగినది వారి కోరిక మేరకు ఎస్సార్ అధినేత శ్రీనివాస్ రెడ్డి చుట్టూ కాంపౌండ్ వాల్ నిధులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముదిరాజులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్న..

ఏపీకి సై తెలంగాణకు నై..!

**సంగెం,గీసుగొండ(ప్రజాజ్యోతి):** బడ్జెట్‌లొ తెలంగాణ ప్రజలకు తెడ్డు చూపిన మోడీ ప్రభుత్వం,తెలంగాణలో 8 ఎంపీలు గెలిపించినందుకు బడ్జెట్ లో నిధులేమైన కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజల నోట్లో మోడీ ప్రభుత్వం మట్టికొట్టిందని గీసుగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు.బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బీజేపీ కుటీల నీతికి నిధర్శనమన్నారు.రూ.48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం బీహార్,ఆంధ్ర ప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం చూస్తుంటే కుర్చీ బచావో బడ్జెట్ లా అర్థమౌతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పై ఈ బడ్జెట్ లో కూడా అతిగతి లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా,ఐఐఎం సహా నేషనల్ ఇన్స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలలో తెలంగాణ కు వివక్ష చూపి అన్యాయం చేశారన్నారు.బీజేపీ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో బడ్జెట్ అన్యాయం చేసిన బీజేపీని బొంద పెట్టడం ఖాయమన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి జూలై 24 (ప్రజా జ్యోతి)

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా పదవి చేపట్టిన తర్వాత అనేక కంపెనీలు తీసుకవచ్చి లక్షలాది మందికి ఉపాధి



అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు గాజుల యాదగిరి, మల్లేపాక వెంకన్న, గునిగంటి యాదగిరి, తెడ్డు హరి బాబు, సోమయ్య, మట్టిపెల్లి వెంకట్, నాగు నాయక్,నరేష్ నాయక్, గోపగాని శ్రీనివాస్, కృష్ణ,వెంకటనర్సు, సింహాద్రి,తడకమళ్ల రవి కుమార్, పుల్లూరు పరుశురాములు, నాగమల్లు యాదవ్,గోపగాని వెంకన్న, లతిబ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ కేంద్రంలోని జిల్లా ఖారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ

## ఖైదీలలో నైపుణ్యాలు అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించే మార్గాలపై ప్రణాళిక రూపొందించాలి

నల్లగొండ జులై 24(ప్రజాజ్యోతి):

ఖైదీలలో నైపుణ్యాలు అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పించే మార్గాలపై ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జైలు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా ఖారాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖారాగారంలోని అన్ని బ్యారెక్స్, వంటగది, స్టోర్ రూమ్, టాయిలెట్స్, కిచెన్, నర్సరీ, ఖారా• నా, మహిళ, పురుష బ్యారక్స్ అన్నింటిని తిరిగి పరిశీలించారు. అంతేకాక ఖైదీలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. వంట సామగ్రిని తనిఖీ చేశారు. వివిధ రకాల నేరాల పై జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఇస్తున్న వైద్య సదుపాయాలు అన్నింటిని తనిఖీ చేయడమే కాకుండా, కొంత మంది ఖైదీలతో ముఖాముఖి మాట్లాడారు. క్షణికావేశంలో తప్పుచేసి జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలు జైలు జీవితం అనంతరం పూర్తిగా మారిపోయి మంచిగా బతకాలని చెప్పారు. గంజాయి, ఫోక్సో, దొంగతనం కేసులలో నిందితులుగా జైలుకు వచ్చిన వారితో ఆయన మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల పూర్తిగా మెదడును పనిచేయకుండా పోతుందని, గంజాయి వల్ల ఎలాంటి లాభం ఉండదని, గంజాయి తీసుకున్న తర్వాత మనిషికి జంతువుకు తేడా లేకుండా పోతుందని అన్నారు. అందువల్ల యువత అలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని కోరారు .జైలు జీవితం తర్వాత ప్రతి ఖైదీ మారాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జైలు సూపరింటెండెంట్ గదిలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వివిధ నేరాలు చేసి జైలుకు వచ్చిన ఖైదీలు మళ్ళీ తప్పులు చేయకుండా మారే విధంగా వారికి కౌన్సిలింగ్ ఇయ్యాల్సిన అవసరం ఉందని, తప్పు చేయడం వల్ల కలిగే అనర్థాలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని, మరోకసారి తిరిగి వారు జైలుకు రాకుండా చూడాలని, వారి జీవితంలో పూర్తిగా మార్పు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన జైలు అధికారులతో కోరారు.



ఇందుకుగాను తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతేకాకుండా జైలులోని ఖైదీలందరికి నైపుణ్యాలు అభివృద్ధిపరిచి స్వయం ఉపాధి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కింద ఇంకా ఎలాంటి పనులు చేస్తే బాగుంటుందో ఆలోచించాలని గంజాయి కేసులు ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకొని జిల్లాలో అలాంటి కేసులు జరగకుండా, అలాగే ఫోక్సోకేసులు జరగకుండా ఖైదీలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా జైలు ఇన్చార్జి సూపరింటెండెంట్ అనిల్ కుమార్, డిప్యూటీ జైలర్లు ఎం. నరేష్, వై. వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ జూలై 24 (ప్రజా జ్యోతి)

మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను హుజుర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణలో ఐటీ



రంగానికి ఉజ్వల భవిష్యత్తును అందించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిపారు అన్నారు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చి ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబి మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి అన్నెం శిరీష కొండారెడ్డి పత్తిపాటి రమ్య నాగరాజు గల్లా సైదులు అద్దంకి సైదేశ్వర రావు పచ్చిపాల ఉపేందర్ చింతకాయల మల్లయ్య పారేపల్లి నరసింహారావు చంద్రమౌళి సుందరయ్య నరసింహారావు శ్రీను, ఎస్.కె నయమ్ ఎస్ సత్యనారాయణ టి నరసింహారావు కర్నే నాగరాజు ఇట్టి మల్ల మధు దుండిగల మల్లేష్ నాగరాజు .నాయుడు వేముల వీరాంజి గొబ్బి రాము గోపి రవి రాజశేఖర్ జక్కుల వెంకటేష్ పుష్ప రహిమ ఉష భవాని లక్ష్మి బాల సైదా జయరాం వేముల అఖిల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

చిలుకూరు జూలై 24 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా చిలుకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్హా10 సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని



దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర రథసారధి కావాలని కోరుకుంటూ చిలుకూరు మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి నరసయ్య ,జనార్ధన్, అన్నపూర్ణ, అంబాల వెంకటి, అంబాల రాంబాబు, కొట్టు పాషా, కొడారు రాంబాబు , అమర గాని లింగరాజు,షాకీర్, మైబెల్లి ,మాదాసు రాజు, రఫీ, ఉడుం నరసింహారావు, సిలివేరు నరసయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల పాస్టర్స్ మండల అధ్యక్షుడుగా రమేష్

## చిలుకూరు మండలం పాస్టర్స్ నూతన కమిటీ

చిలుకూరు జులై 24 (ప్రజా జ్యోతి) :

చిలుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికను



గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జె సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసర్, కోర్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షుడిగా పి రమేష్, ప్రధాన కార్యదర్శిగా రవితేజ, ట్రెజరర్ గా ఎం హనోక్, ఉపాధ్యక్షులుగా ఆర్ జాషువా, జాయింట్ సెక్రటరీగా ఉదయ్, గౌరవ అధ్యక్షులుగా ఇశ్రాయేల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఈ ఉదయ్, ఎం లూకా, ఎస్ సిద్ధార్థ, గౌరవ సలహాదారులుగా సామ్యూల్, ఏసుపాదం లను ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ నాయకులు సామ్యూల్, పరంజ్యోతి, అల్లూరి అబ్రహం, డానియల్, సురేష్ నియోజకవర్గ వివిధ మండల అధ్యక్షులు సిహెచ్ ఆదాము, లాజర్, పాల్చారి, రామారావు, గాబ్రియల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోదాడలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ జూలై 24 (ప్రజా జ్యోతి)

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు కోదాడలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణ సమీపాన దుర్గాపురం లో గల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బొల్లం మల్లయ్య యాదవ్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు కేటీఆర్హా10 సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపి హైదరాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలంగాణ ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్ర రథసారధి కావాలని కోరుకుంటూహా కోదాడ నియోజకవర్గ ప్రజల తరపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటి ఆవరణలో మొక్కలు నాటారు. పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుక్కడపు.బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా. కవితా రాధారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ, ముస్లిం మైనార్టీ, కార్మిక విభాగం నాయకులు షేక్.నయీమ్, మామిడి.రామారావు, కర్ల. సుందర్ బాబు, ముత్తవరపు. రమేష్, సాదిక్,



సైదులు, నల్ల. భూపాల్ రెడ్డి, మాదాల. ఉపేందర్, షాకీర్, అబ్బా, అభిదర్ నాయుడు, బాదే. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చెయ్యి

- యూజీసీకి భారీగా తగ్గిన నిధులు.
- రామావత్ లక్ష్మణ్ నాయక్.
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు

కొండమల్లేపల్లి జూలై 24 ప్రజా జ్యోతి:

కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండి చెయ్యి చూపించింది. దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించలేదు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్. గత ఓటాన్



బడ్జెట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు , ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్ ను పెంచారు. బడ్జెట్ మొత్తంలో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గింది. గత మొత్తం బడ్జెట్ 45,03,638 కోట్ల నుండి 48,21,000 కోట్లకు పెరిగింది. అంటే 7 శాతం బడ్జెట్ పెరిగింది. కానీ విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గింపు చేశారు.బిజెపి ప్రభుత్వం ఈ దేశంలో సమూల మార్పులు తెచ్చే,భవిష్యత్ మార్చే విద్యావిధానం అని తీసుకుని వస్తున్న నూతన విద్యావిధానం - 2020 ఈ బడ్జెట్ తో అమలు చేస్తారా అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రశ్నిస్తుంది.బడ్జెట్ ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకొని నిధులు కేటాయించాలని ఎస్. ఎఫ్. ఐ కోరుతుంది

# ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా జ్యోతి న్యూస్ మోత్కూర్ (ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మేగా రెడ్డి, కొనతం యాకూబ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుశీపాక లక్ష్మి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మండల మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి, జిల్లా నాయకులు మర్రి అనిల్, కొండ సోమల్లు,



మాజీ సర్పంచులు భయ్యాని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, మండల యూత్ అధ్యక్షులు గనగాని రాజేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నెబోయిన మచ్చగిరి, బిఆర్ఎస్ నాయకులు చుక్క వెంకన్న, చల్లోటి నరేష్, అన్నం దాస్ విద్యాసాగర్, బండి వెంకటేష్, నాకరిక%శీ%టే మచ్చ గిరి, మొరిగాల వెంకన్న, పైళ్ల బుచ్చయ్య, బందెల శ్రీను, కూరెల్ల రమేష్, కుక్కల ఆంజనేయులు, కనుకు రాజు, కోక బిక్షం, మొరిగాల శ్రీను, కిష్టయ్య, షేక్ పాషా, పబ్బు మల్లేష్, బుశీపాక నాగరాజు, పొన్నెబోయిన మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీరాజ్ ఏఈ గా లావణ్య

నడిగూడెం ,జులై 24 ,ప్రజా జ్యోతి:



మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా కే లావణ్య బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలంలో పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ బదిలీపై మండలానికి వచ్చారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న పెండింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# పల్లా. రామకృష్ణ మృతి పెరిక సంఘానికి తీరని లోటు

## ఆదర్శప్రాయుడు పల్లా. రామకృష్ణ

కోదాడ టౌన్ జూలై 24 (ప్రజా జ్యోతి)

కోదాడ పట్టణంలోని శ్రీరంగపురానికి చెందిన పల్లా.రామకృష్ణ మృతి పెరిక సంఘం తో పాటు



విద్యారంగానికి తీరని లోటు అని పెరిక సంఘం రాష్ట్ర నాయకులు,సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ. సత్యనారాయణ,పెరిక హాస్టల్స్ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల. నాగర్జునలు అన్నారు. బుధవారం రామకృష్ణ పెద్దకర్మ సందర్భంగా వారి నివాసంలో స్థానిక సంఘ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఇతరులకు ఆదర్శంగా జీవించారాని వారి మృతి విద్య రంగానికి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జైల్ల శాఖ రిటైర్డ్ డిజి బచ్చు. సైదయ్య,జిల్లా నాయకులు సముద్రాల. రాంబాబు,గుండా. గోపీనాథ్, పల్ల. వీరయ్య,గోపయ్య, కన్నె. కొండల్ రావు, వనపర్తి. ఉపేందర్, జుట్టు కొండ.వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్డీ కోట్లు తొలగించ వద్దంటూ మున్సిపల్ చైర్మన్ కు వినతిపత్రం అందజేత

కోదాడ టౌన్ జులై 24 (ప్రజా జ్యోతి)

కోదాడ పట్టణంలోనిహాబడ్డీ కోట్లను తొలగించి తమను రోడ్డున పడేయవద్దంటూ పలువురు చిరు వ్యాపారులు, బడ్డీ కోట్ల సంఘం నాయకులు బుధవారం కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీలను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులు షేక్. నయీమ్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తూహాగత 50 సంవత్సరాల నుండి బడ్డీ కోట్లు వేసుకొని పేదలు ఉపాధి పొందుతున్నారని ఇప్పటికిప్పుడు వారిని ఖాళీ చేయిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమంది ఈ విలువైనటువంటి స్థలాన్ని ఆక్రమించేందుకుహావచ్చిన వారిపై ధర్నాలు, పోరాటాలు చేసి ఇంతకాలం ఈ స్థలాన్ని కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న పేదలందరి పట్ల దయవుంచి మినీ షాపులను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పాండురంగారావు, ఉపాధ్యక్షులు దస్తగీర్, కోశాధికారి మహమ్మద్. అలీ,సైదులు, రామారావు,సోమయ్య, వేణుగోపాలరావు,జాఫర్, అబ్దుల్ రహీం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# డిగ్రీ ఫలితాలలో త్రివేణి డిగ్రీ కళాశాల హవా

కోదాడ టౌన్ జూలై 24 (ప్రజా జ్యోతి)

మహాత్మా గాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన ఆర్ .భాగ్యలక్ష్మి రెండవ సెమిస్టర్ లో 10/10 జిపిఏ గ్రేడ్ , నాలుగో సెమిస్టర్ లో ఎం.డి దానిష్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్ లో దొంగరి స్వస్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జిపిఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి డిగ్రీ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగానికి మొండి చేయి చూపించిన మోడీ ప్రభుత్వం

హుజూర్ నగర్ జూలై 24 (ప్రజా జ్యోతి)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రైతంగానికి బడ్జెట్లో మొండి చేయి చూపించిందనీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు అన్నారు.

బుధవారం పట్టణంలోని అద్ద రోడ్ సెంటర్ నందు తెలంగాణ రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ వ్యతిరేకంగా నల్ల కండువాలు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంగళవారం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ గా వారు అభివర్ణించారు.2019 -20 వ్యవసాయానికి 5.46% అప్పటి నుండి తగ్గుతూ తగ్గుతూ 2024 25 బడ్జెట్లో కేవలం3.15% కేటాయించి చేతులు దులుపుకున్నారు. . మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయినంక ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ ఈ దేశంలో రైతుల ఆదాయం రెండింతలు అయిందని వారన్నారు. కానీ కేటాయింపు లలోసగానికి సగం తగ్గించారు. ఇలాంటి కేటాయింపుల వలన, సబ్సిడీలు తగ్గి, వడ్డీ రేట్లు పెరుగుతాయి దీనివలన రైతులు, వ్యవసాయ కూలీలుమధ్యతరగతి ప్రజలు వీధిన పడే పరిస్థితి వస్తుందని వారన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, రైతు సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మామిడి నరసయ్య, జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, బత్తిని మల్లయ్య, కొట్టు మోహన్రావు ఎల్లావుల రాము, తురక అంజయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ సాయి రెడ్డి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి



**బోధన్,జూలై 24 (ప్రజా జ్యోతి) :** వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయిరెడ్డి,దేవాదాయ శాఖ ఉన్నత ఉద్యోగి శాంతి తో అక్రమ సంబంధం కలిగి ఉండి ఒక మగ బిడ్డకు జన్మకు కారణమైనట్లుగా ఆరోపణలు ఎదుర్కొన్న విజయ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ, తెలుగు దేశం పార్టీ నిజామాబాద్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,న్యాయవాది సీహెచ్ వి హన్మంతరావు డిమాండ్ చేశారు.విజయ్ సాయిరెడ్డి విశాఖపట్నం లోని పలు ప్రభుత్వ,ప్రైవేటు, వ్యక్తులకు చెందిన విలువైన భూములను అక్రమించినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నట్లు గుర్తుచేశారు.శాంతి భర్త మదన్ మోహన్,విజయ్ సాయిరెడ్డి పై స్పష్టమైన ఆరోపణలతో ఉన్నత అధికారులతో పిర్యాదు చేసినందున విజయ్ సాయిరెడ్డి డిఎన్ఏ పరీక్షకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు.రాజకీయ ఉన్నత పదవులను అడ్డంగా పెట్టుకొని విలువైన భూములను కొల్లగొట్టడంతో పాటు అనైతిక చర్యలకు పాటుపడ్డ విజయ్ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారని అన్నారు.దినితోపాటు విజయ సాయిరెడ్డి అక్రమాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం విజయ సాయిరెడ్డి అక్రమ చర్యలను కూలంకషంగా పరిశీలించడంతో పాటి ఆయనకు సహకరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.శాంతి మదన్ మోహన్ దంపతులతో పాటు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.

## పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన గ్రామస్తులు



**ఎడపల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి మండలం బాపునగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత నియమ నిష్ఠలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. బోనాల పండుగ సంద ర్భంగా గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను,పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్తులందరినీ సుభిక్షంగా ఉంచాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రంజిత్, రాము, రాజ్ కుమార్ స్వామి, కిషోర్, నరసింహులు, శేఖర్, వెంకట్,శివ,సంజు కుమార్, రాజశేఖర్, పోచయ్య,లింగం, సింహాద్రి,గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభం



**బోధన్,జూలై 24 (ప్రజా జ్యోతి) :-** ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా బుధవారం బోధన్ ఆర్టీసీ డిపోలో వారోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా బోధన్ ఏసిపి శ్రీనివాస్,విశిష్ట అతిథిగా ఎంవిఐ శ్రీనివాస్ హాజరైనారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డ్రైవర్లకు సూచించారు.అలాగే ప్రజలు అత్యంత సురక్షితమైన డ్రైవర్లతో నడపబడే ప్రజా రవాణాను ఆదరించాలని విజ్ఞప్తి చేసారు.అనంతరం ఉత్తమ డ్రైవర్లకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసి సన్మానించారు. ఆర్టీసీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్ సూపర్వైజర్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం పిఆర్టియుతోనే సాధ్యం

### – పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయాలంటే కేవలం పిఆర్టియు తోనే సాధ్యమవుతుందని పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని నీల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెంజల్ మండలం పిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి సభ్యత నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఉపాధ్యాయులతో సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పి ఆర్ టి యు సభ్యత పక్షోత్సవంలో భాగంగా రెంజల్ మండలంలోని ఉపాధ్యాయుల సభ్యత నమోదు చేపడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, వారి సేవలో పిఆర్టియు ముందుంటుందని, ఎస్జిటి ఉపాధ్యాయులకు నూతనంగా 5000 రూపాయలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను అతి త్వరగా మంజూరు చేయించడం, ఉపాధ్యాయుల ప్రమోషన్ ఇప్పించే బాధ్యత పిఆర్టియు సంఘం తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ లను ముఖ్యమంత్రి గారితో మాట్లాడి నిధులను విడుదల చేయిస్తామని, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఉపాధ్యాయులు అందరూ సంఘటితంగా ఉండి, సంఘానికి వెన్నుదన్నుగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. సమస్యలను పురస్కరించాలంటే పిఆర్టిలో సభ్యుడిగా ఉంటేనే మన బలమే పిఆర్టియు కు ధైర్యం అని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను పరిష్కరించి ఘనత పిఆర్టియు కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఇలైపు శంకర్, పి ఆర్ టి యు మండల కార్యదర్శి సాయా రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, కిషోర్, శంకర్, రఫిక్, తాహెర్, అజీమ్, అయుబ్ మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణకు బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది




**బోధన్,జూలై 24 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా బోధన్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీఓ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వము జూలై 23వ తేదీ మంగళవారం నాడు బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.బడ్జెట్లో పేద ప్రజలు,మధ్యతరగతి ప్రజల కోసం కాకుండా దేశంలో ఉన్నటువంటి పెట్టుబడుదారులకు పూర్తిస్థాయిలో కేటాయించటం జరిగిందని ఆరోపించారు.దీనితో పాటు తెలంగాణ రాష్ట్రానికి,ఇతర రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించడంలో పూర్తి వైఫల్యం చెందింది.తమకు మద్దతు ఇస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ నిధుల కేటాయిస్తూ తన రాజకీయ నీతిని కేంద్ర ప్రభుత్వం చెప్పకనే చెప్పినట్టుగా ప్రదర్శించింది.ఇది సరైన పద్ధతి కాదని దేశంలో గ్రామీణ ఉపాధి హామీ కొరకు మేధావులు అలాగే ఇతరులకు కూడా సుమారుగా రెండు లక్షల నలభై కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి సూచన చేస్తే కేంద్ర ప్రభుత్వం మట్టుకు 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించింది.అలాగే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలి.సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి.గ్రామీణ ప్రాంతం తో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీని విస్తరించాలని అన్నారు.ఆహార పదార్థాల ధరలు మూడు పాయింట్ ఐదు శాతం నుండి 7.5% పెరిగాయని వాటిని నియంత్రించాలని పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులకు ఆహార పదార్థాల సబ్సిడీ గత సంవత్సరం రెండు లక్షల 12 కోట్లు కేటాయించారు కానీ ఈ సంవత్సరం రెండు లక్షల ఐదు కోట్లు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసం అన్నారు.బడ్జెట్ లో ఏడు కోట్లు తగ్గించిన మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 85 లక్షల కోట్ల కుటుంబాలకు ఆకలితో ఉండే పరిస్థితులు నెలకొనున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తిరునగరి శశికళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కార్యకర్తలు గైని రాములు, షేక్ నజీర్,అడప బోర్ర సాయిలు,పల్లికొండ షింటు సాయినాథ్,నేహల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**ఎడపల్లి,జూలై 24 (ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి మండలం లోని ఏ ఆర్ పి క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై ఎడపల్లి పోలీస్ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మేదార్ భీమ్రావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇంట్లో తమ తల్లిదండ్రులకు అలవాటు ఉంటే వారికి అవగాహన కల్పించి మాన్పించే విధంగా కృషి చేయాలన్నారు.అలాగే ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందికరంగాను చీకటి మయంగా మారుతుందని అన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లను చేసుకొని ముందుకు నడవాలని ఎలాంటి దురలవాట్లకు బానిస కావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గణేష్,కేశవ్, లాల్, ఉపాధ్యాయులు సాయిలు, సంగీత, స్రవంతి, సురేందర్ గౌడ్, రాజేశ్వర్, రాజ్యలక్ష్మి, భూషణ్, సిఆర్పి సుమలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పిఆర్టియు ప్రధాన కార్యదర్శికి ఘనంగా సన్మానం



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** మండలంలో 19 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, పి ఆర్ టి యు సంఘానికి అహర్నిశలు కృషిచేసి, బదిలీపై వెళ్తున్న పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి సాయ రెడ్డికి రెంజల్ మండల పిఆర్టియు శాఖ పక్షాన ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని రెంజల్ మండల పిఆర్టియు అధ్యక్షులు సోమలింగం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు సాయి రెడ్డికి పిఆర్టియు శాఖ మరియు ఎంపీడీవో శ్రీనివాస్, పూలమాల శాలువతో సన్మానం చేపట్టారు. ఉపాధ్యాయ వృత్తిలో మండలంలో ఎన్నో సేవలను అందించి ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఇలైపు శంకర్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పి ఆర్ టి యు రెంజల్ మండల శాఖ నాయకులు తాహెర్, సునీల్, కిషోర్, కృష్ణ , అజీమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో చెరువు కట్టలపై మొక్కలు నాటుట




**కోటగిరి, జూలై 24, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామ చెరువు కట్టపై వన మహోత్సవం బుధవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్, మాట్లాడుతూ కోటగిరి మండలం లింగాపూర్ గ్రామంలో చెరువు కట్ట పైన ఈత ఖజురా చెట్ల మొక్కలను నాటడం జరిగింది టిఎప్టి గీతా కార్మికులు చెరుకట్టల పైన ఈత తాటి ఖర్జూర చెట్లను సుమారు 500 ఈత మొక్కలను పెట్టడం జరిగింది గీత కార్మికులు చెరువు కట్టల పైన ప్రభుత్వ స్థలాల పైన ఈత మొక్కలు నాటుకొని చెట్లను పెంచుకోవడం వలన రాబోయే రోజులలో గీత వృత్తి మరింత అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుందని సహకార సంఘాలు టిఎప్టి కార్మికులు వన పెంపకం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులోనే భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ చెట్ల ద్వారా రాబోయే రోజులలో ప్రజలకు స్వచ్ఛమైన కళ్ళుని ఇవ్వటానికి తోడ్పడుతుందని అన్నారు ప్రభుత్వం వన పెంపకానికి గ్రామాలలో ఐదు ఎకరాల భూమిని సహకార సంఘాలకు 10 ఎకరాలు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ టి ఎఫ్ టి కార్మికులు రాజా గౌడ్, గంగాధర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివారి సంఘం మండల కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు బి వెంక గౌడ్, శ్రీధర్ గౌడ్, బి పందరి గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సాటపూర్‌లో ప్రత్యేకంగా సానిటేషన్ పనులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** మండలంలోని సాటపూర్ గ్రామంలో గల ప్రధాన మురికి కాలులను జెసిబి సహాయంతో పనులను చేపట్టినట్లు ఎంపీవో రఫీ హైమద్ తెలిపారు. బుధవారం సాటాపూర్ గ్రామంలో గల పలు ప్రధాన మురికి కాలువలు కూడుకపోవడంతో తొలగించేందుకు జెసిబి సహాయంతో పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో మురికి కాలువలు శుభ్రం లేకపోవడంతో, రోడ్లపైకి మురికి నీరు రావడంతో ప్రజలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, సిబ్బందితో కాని పనిని ప్రత్యేకంగా జెసిబి సహాయంతో మురికి కాలువలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ ఆలీ, కంప్యూటర్ ఆపరేటర్ మంగు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది

### జిల్లా మోర్చ అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 24** కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను నమ్మి ఓటేస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని జిల్లా మొర్చ అధ్యక్షురాలు పంచారెడ్డి ప్రవళిక అన్నారు. మాక్లూర్ మండల కార్యవర్గ సమావేశం మామిడిపల్లి గ్రామంలో బీజేపి మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచరెడ్డీ ప్రవళిక హాజరయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంతోష్, నాయకులు అనిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో అభివృద్ధి, అధికారుల పని తిరును పర్యవేక్షించిన ట్రైనింగ్ అడిషనల్ కలెక్టర్ శ్రీ సంకిత్ కుమార్







**ప్రజాజ్యోతిభీమ్ గల్ :జులై 24** నిజామాబాదు జిల్లా భీమ్ గల్ మండలం పెద్దమ్మ కడితండ ,కొత్త తండా మరియు రహత్ నగర్ గ్రామాలను ట్రైని అడిషనల్ కలెక్టర్ గ్రామాలను సందర్శించినారు.ఈ సందర్శనలో భాగంగా గ్రామంలో డంపింగ్ షెడ్డు నర్సరీ పల్లె ప్రకృతి వనం అంగన్వాడి స్కూల్స్ ప్రైమరీ స్కూల్స్ సానిటేషన్ భాగంలో ఇంటింటికి తిరుగుతూ పరిశీలించరు.అలాగే గ్రామపంచాయతీ రికార్డ్స్ పరిశీలించారు .గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఇందులో భాగంగా శ్రీ శివ కృష్ణ డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్మూర్ , శ్రీ గంగుల సంతోష్ కుమార్ ఎంపీడీవో ,శ్రీ జావిద్ అలీ ఎం పి ఓ ,రవీందర్ ఏపిఎం, ఐకెపి సిబ్బంది నరేష్ ,శీను ,గంగాధర్ , ఈజీఎస్ సిబ్బంది రమేష్ ,గణేష్ పూర్ణచంద్ ,పంచాయతీ కార్యదర్శులు మమత ,శిరీష మరియు తిరుపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు ...

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డి జూలై -24(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ఇతర రాష్ట్రాలకంటే ఎంతో అభివృద్ధి చెందిందని దానికి అప్పటి రాష్ట్ర మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు పాత్ర కృషి ఎంతో వుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులు అల్లం శ్రీనివాస్, పోచయ్య కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల మాజీ అధ్యక్షుడు నాగం సురేందర్, బర్కత్ ఖాన్, బబ్బ్యా, సొసైటీ సభ్యులు దేవదాస్, నాగరాజు, భూపాల్, మాజీ సర్పంచ్ సత్యం, దయాకర తోపాటు పలువురు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 24 :** అంగన్వాడి కేంద్ర పరిధిలోని గర్భిణీ, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్టలో గల మూడు అంగన్వాడి కేంద్రాలలో ఆమె తనిఖీ చేపట్టారు. అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు మరియు గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న పోషకాహారాల, గుడ్లు, చిన్నారుల బరువు సూచికల రికార్డులను తనిఖీ చేపట్టారు. అనంతరం అంగన్వాడిలో చేరినటువంటి నూతన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టా, అంగన్వాడి కేంద్ర ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థుల తల్లులు, గర్భిణీ, బాలింతలు, సిబ్బంది తదితరులున్నారు.

# విజయవంతంగా రుణమాఫీ

* జిల్లాలో 47616 రుణమాఫీ లబ్ధిదారులకు 237.50 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ
* జిల్లాలో రుణమాఫీ అమలు తీరుపై సంబంధిత అధికారులతో సమావేశం
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రజాజ్యోతి :రుణమాఫీ అమౌంట్ జమ గాని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో రైతు రుణ మాఫీపై జిల్లా వ్యవసాయ, లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 47,616, మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ లో భాగంగా 237.50 కోట్లు రుణం మాఫీ జరిగిందని చెప్పారు. క్షేత్రస్థాయిలో రుణమాఫీలో సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకొని ఈ పథకం పగడ్బందీగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రైతు రుణమాఫీ బృహత్తర కార్యక్రమం అని రైతుల శ్రేయస్సు కోరి రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని ఈ దిశగా ముందుకు పోవాలన్నారు. తద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందనిచెప్పారు.ఇందులో ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే మండల లేదా జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో మిగిలిన రైతులకు రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించి త్వరలోనే రుణమాఫీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అపోహ చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి జిల్లా కోపరేటివ్ అధికారి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ని, అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలి



జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి

చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నల్లనాగుల శ్వేత వేంకటాచారి చైర్ పర్సన్ గా కామిడి జీవన్ రెడ్డి వైస్ చైర్మన్ గా ఎర్రి రామ్ రెడ్డి, అస్రర్ల అంజయ్య, అర్జుల పోషి రెడ్డి, వంగ కృష్ణ రెడ్డి, బైతి శ్రీనివాస్, ధరావత్ లక్ష్మి, సింగపాక కుమార్, చల్లా అండాలు, బండారి కనకయ్య, బైరగోని భాను ప్రకాష్, పాల లక్ష్మీ నారాయణ, తడక లింగమూర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రమాణస్వీకారం చేశారు. మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నూతన పాలకవర్గం వ్యవసాయ మార్కెట్ ని, అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలి, రైతులకు అన్ని విధాలా అండగా ఉండాలి, కొనుగోళ్లు సరిగ్గా జరిగేల చూడాలి నేడు ప్రజాపాలన జరుగుతున్నది, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కి పట్టం కట్టిన ఏడు నెలల వ్యవధిలోనే రాహుల్ గాంధీ నేతృత్వంలో సోనియా గాంధీ ఆదేశాల ప్రకారం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు.గత ప్రభుత్వం రైతులకు మోసం చేస్తే మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుంది.ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రుణ మాఫీ జరుగుతుంది.కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చిన కూడా రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తున్నారు.రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో ఎమ్మెల్యే గా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశా, గోదావరి జలాలు తెప్పించ, డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజి, సోషల్ వెల్ఫేర్ స్కూల్ మంజూరి చేయించాను.మన ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తూ అందరికీ అండగా ఉంటాను అని అన్నారు.

## రైతు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసి రైతులకు కొత్త రుణాలను అందించాలి

* జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బుధవారం సిద్దిపేట పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట బ్రాంచ్, ఎస్బిఐ వ్యవసాయ, వాణిజ్యశాఖ బ్రాంచ్ లను సందర్శించారు. రైతు రుణమాఫీ పంట రుణాల రీ షెడ్యూల్ ను పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేస్తున్నారా అని బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు పంట రుణాల రీ షెడ్యూల్ కోసం వచ్చిన రైతులతో మాట్లాడి రుణమాఫీ పంట రుణాల మంజూరు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా చేతనందించి వ్యవసాయ రంగంలో మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ కార్యక్రమం తీసుకువచ్చిందని, లక్ష రూపాయల లోపు విడుదలైన రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి ఈనెల నెలాఖరులోగా ఆయా రైతులకు కొత్త రుణాలను అందించాలని అన్నారు. అదేవిధంగా లక్షా లోపు పంట రుణం ఉండి మాఫీ కానీ రైతుల ఫిర్యాదుల స్వీకరించేందుకు ప్రతి బ్యాంకులో ఏర్పాటు చేసిన ఎంక్వైరీ సెంటర్లో అవసరమైతే అదనంగా మరో కౌంటర్ ను ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని అన్నారు. ప్రతి బ్యాంకులో ప్రతి రోజు 100 రుణాల రెన్యువల్ చేయాలని ఎల్డీఎం హరిబాబును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వికాస్, మేనేజర్ సురేష్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ జయంత్, మేనేజర్ సుధీర్ బ్యాంకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం బుధవారం రోజున ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యాలయంలో జరగగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ ల విద్యార్థులు అనేకంగా ఇబ్బంది పడుతున్నారని విద్యా సంవత్సరం ప్రారంభం అయి రెండు నెలలు అవుతున్న విద్యార్థులకు రావలసినటువంటి కాస్మొటిక్ చార్జీలు పుస్తకాలు బుక్స్ తో పాటు వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎంబీబీఎస్ డాక్టర్లను హాస్టల్స్ కు అపాయింట్ చేయాలని అన్నారు విద్యార్థులకు పెడుతున్న భోజనాలలో పురుగులు వస్తున్నాయనీ హాస్టల్ లను పర్యవేక్షణ లోపించింది అని అలాగే రెంటెడ్ గా నడుస్తున్న హాస్టల్స్ కు సొంత భవనం లేక ఇబ్బందులు గురవుతున్నారని వారు అన్నారు ఈ వర్షాకాలంలో విద్యార్థులకు గొడుగులు అందించాలని వారు డిమాండ్ చేశారు పుస్తకాలు జిల్లా కేంద్రానికి వచ్చిన విద్యార్థులకు అందజేయడంలో అధికారులు నిర్లక్ష్యం చెందుతున్నారని వారు తెలియజేశారు విద్యార్థులకు రావాల్సినటువంటి పుస్తకాలు సమయంకు అందించాలని వారు కోరారు లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండా సంజీవ్ కుమార్ జిల్లా నాయకులు మధిర గుండె అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి

చిన్నకోడూర్ ,జూలై 24 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై అక్కసు వెల్లకక్కిందని, బడ్జెట్ తో తేలిపోయిందని ఆయన మండిపడ్డారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడవలసి ఉండగా, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను మాత్రమే కాపాడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలో, రెండు రాష్ట్రాలలో వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయిస్తామని ఉన్నా, ఆంధ్రప్రదేశ్ కు నిధులు కేటాయించి, తెలంగాణ 9 జిల్లాలకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణలో ఉన్న ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై వివక్ష చూపుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి రైతులకు సాగునీరు అందించినట్లు తెలిపారు. బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం నుంచి 17 మంది ఎంపీలు ఉన్నట్లు తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ నాయకత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా నిధులు ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను నిరాశకు గురి చేసినట్లు తెలిపారు .కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన ప్రేమతో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం ఏమిటని మండిపడ్డారు .గోదావరి నదుల నీళ్ల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని తెలిపారు. రాష్ట్రానికి నవోదయ పాఠశాలలు ఇవ్వాలని కోరారు .రాష్ట్రానికి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి నిధులు తీసుకురాకపోవడం ఏంటని ప్రశ్నించారు.

ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు,సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండం రవీందర్ రెడ్డి ,గాజుల బాబు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణం బోర్డు కూల్చివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి...



మనోహరాబాద్, జూలై 24 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ గ్రామంలో క్రీడా ప్రాంగణం బోర్డు గ్రామంలో ఎవరు లేని సమయంలో పట్టపగలే కూల్ చేశారని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.బుధవారం పట్టపగలే ఎవరు లేని సమయంలో జెసిబి సహాయంతో సుమారు 57000 ఖర్చుతో చేసిన క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేశారు.గ్రామస్తులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్న అధికారులు గ్రామానికి రాకుండా వారిని కార్యాలయానికి పిలిపించుకొని కూల్చిన వ్యక్తితో సంప్రదింపులు చేసినట్లు సమాచారం.గత ప్రభుత్వం పిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలం ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేస్తే క్రీడా ప్రాంగణానికి సంబంధించిన భూమిని కబ్జా చేసిన వ్యక్తి ఆ భూమిలో ప్రభుత్వ బోర్డు ఉండకూడదని పట్టపగలే కూల్చివేశాడు.సంబంధిత అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు. మనోహరాబాద్ ఎంపీడీవో వివరణ క్రీడా ప్రాంగణం కబ్జా చేసి బోర్డు కూల్చిన వ్యక్తిపై వెంటనే చర్యలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఆదాయానికి గండి పరుస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేయిస్తామని ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు సస్పెండ్

మర్కూక్ జులై 24(ప్రజాజ్యోతి ) మర్కుక్ పోలీస్ డిపార్ట్ మెంట్ లో హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం బుధవారం సస్పెండ్ చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్‌లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ హెచ్చరించారు.

## ఒకరికి వీడ్కోలు.. మరోకరికి స్వాగతం



జగదేవపూర్, జులై24(ప్రజాజ్యోతి): జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శిగా పనిచేసిన వేణు బదిలీలో భాగంగా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లికి వెళ్లారు. మర్కూక్ మండలం వర్దరాజ్ పూర్ లో పనిచేస్తున్న కార్యదర్శి శైలేష్ తిమ్మాపూర్ గ్రామ కార్యదర్శిగా బదిలీపై వచ్చారు. బుధవారం గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నేత సుమన్ ఇద్దరికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శి వేణు గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని, అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు ఉంటుందని తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం



సిద్దిపేట(నంగునూర్) ప్రజాజ్యోతి: నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన బాలకృష్ణ రెడ్డి, జయపాల్ యాదవ్,వెంకటేశం అనే ఉపాధ్యాయులకు బుధవారం రోజున గ్రామస్థుల ఆధ్వర్యం లో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎంసి మాజీ చైర్మన్ శనిగరం రాజు ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని విద్యార్థులను మంచిగా వారి ప్రతిభను గుర్తించి వారిని మంచిగా ప్రతిభ వంతులను చేసిన వారు అని కొనియాడారు.ఇక్కడ ఏ విధంగా మా విద్యార్థులను తీర్చి దిద్దరో బదిలీ పై వెళ్లిన నూతన పాఠశాలలో రెట్టింపు ఉత్సాహం తో పని చేయాలని అన్నారు.అనంతరం బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి మేమెంటలను అందించారు.అలాగే పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయురాలకు శ్రీదేవి,సువర్ణ శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముకుందం,మాజీ సర్పంచ్ సత్తావ్వ,సెక్రటరీ విజయ్,గ్రామ నాయకులు తేలు శ్రీశైలం, ఏనుగుల రాజీ రెడ్డి కాయిత కృష్ణమూర్తి, బాల్ద మల్లేశం,రవీందర్,శ్రీనివాస్,గుండేల్లి శ్రీకాంత్,అనిల్ యాదవ్, నర్సింహులు,శ్రీను,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అన్నప్రసన్న



జగదేవపూర్, జులై 24(ప్రజాజ్యోతి): జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో మూడో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా అంగన్‌వాడీ కేంద్రంలో చేరిన పిల్లలకు అన్న ప్రసన్న నిర్వహించామని టీచర్ కళ తెలిపారు. అలాగే ఏఎన్ఎం పిల్లలకు చేతుల శుభ్రతపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఆయా, పిల్లలు పాల్గొన్నారు.

## పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కమిషనర్ షేక్ యాస్మిన్ భాష కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పట్టురైతుల సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పట్టు గూళ్లకు ఇతర రాష్ట్రాల్లోని మార్కెట్లలో కంటే ధర కిలోకు100 నుంచి 200 రూపాయలు తక్కువ రావడంతో ఇక్కడ రైతుల నష్టపోతున్నారని అన్నారు. సరైన ధర రైతులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్లో పట్టుగూళ్లు అమ్మిన రోజే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డబ్బులు లేటుగా రైతులకు అందడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతులకు అందేలా చూడాలని కోరారు. పట్టుపురుగు లకు వినియోగించే మందులను, పరికరాలను సబ్సిడీపై రైతులకు అందించాలని కోరారు . కార్యక్రమంలో పట్టు రైతుల సహకార సంఘం నాయకులు పెద్దోళ్ల నర్సింలు, పి. యాదగిరి, బి. నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.





## విశిష్ట వ్యక్తి "పురస్కార గ్రహీత రంగాచారికి జర్నలిస్టుల సన్మానం.

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి : తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం" వారు పలు రంగాలలో కృషి చేసిన వారికి అందించే విశిష్ట వ్యక్తి" పురస్కారం టి యూడబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు, సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి కి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట అర్బన్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ తరపున రంగాచారికి బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగాచారి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పత్రికా, మీడియా రంగంలో పనిచేస్తున్న తనకు తోటి జర్నలిస్టులు, వీడియో కెమెరా జర్నలిస్టులు ఎంతగానో సహకరించారన్నారు. వారందరి సహకారం వల్లే ఈరోజు శ్రీవైష్ణవ సేవా సంఘం పురస్కారం తనకు దక్కిందన్నారు. తనకు పురస్కారం అందించినందుకు శ్రీ వైష్ణవ సేవా సంఘం వారికి, అన్ని వేల సహాయ సహకారాలు అందించిన తోటి జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు సంజీవరెడ్డి, రంగదాంపల్లి శ్రీనివాస్, అర్బన్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ కోశాధికారి సంతోష్, సహాయ కార్యదర్శి జైపాల్ రెడ్డి గౌరవ సలహాదారు రమేష్, ఆఫీస్ ఇంచార్జ్ బి, శ్రీనివాస్, కమిటీ సభ్యులు నరేష్, కెమ్మసారం శ్రీనివాస్, శ్రీకాంత్, మహేష్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- మాజీ ఎంపిటిసి మహేష్ యాదవ్



జగదేవపూర్, జులై24(ప్రజాజ్యోతి): రైతు సంక్షేమ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ యువనేత మహేష్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగు తుందన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టు కుని దేశ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఆరు గ్యారెంటీ అమలుతో పాటు రుణమాఫీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ అంటేనే సంక్షేమం అని పేద ప్రజల అభివృద్ధి కోసం పని చే స్తుందన్నారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫి చేస్తామని చె ప్పి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన వెంటనే చేసి చరి త్ర సృష్టించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చిన్న చూపు చూస్తుందని బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమన్నారు.

## స్వల్ప వర్షాలకి కొట్టుకుపోయిన రోడ్లు

* రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
* అధికారులు స్పందించి రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

జహీరాబాద్, జులై 24(ప్రజా జ్యోతి న్యూస్): ఝరాసంగం: రహదారులను అభివృద్ధికి సూచికగా భావిస్తారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు, వాహనదారులకు నరకప్రాయంగా మారాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు నానా అవస్థలకు గురవుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు ధ్వంసమై ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. వనంపల్లి నుంచి సిద్దాపూర్ మీదుగా ఝరాసంగం వరకు వెళ్లే రహదారి ధ్వంసమై ప్రయాణికులకు నరకయాతన చూపిస్తుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రోడ్లపై ఉన్న గుంతలలో నీరు నిండడంతో ప్రయాణించా లంటే ప్రజలు జంకుతున్నారు. మాచునూర్ నుంచి బర్దిపూర్ వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా తయారయింది. జీర్లపల్లి నుంచి చిలేమామిడి, కోహిర్ క్రాస్ రోడ్ వరకు ఉన్న రోడ్డుపై కంకర తేలింది. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేపట్టాలని ఆయా గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు ప్రయాణికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ధరణి సమస్యలపై నివేదిక ఇవ్వండి

-తహసీల్దారుల సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసరావు

తాండూర్ జులై 24 ప్రజా జ్యోతి:- ధరణి లో భూముల అంశాలపై వస్తున్న సమస్యలను తెలియజేసే విధంగా నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేయాలని



తాహసిల్దార్ల సమావేశంలో తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం రోజు ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధరణి పోర్టబుల్ అంశంపై చర్చించారు. ఇట్టి సమావేశంలో తాండూర్ , కోడంగల్ , యాలాల , దుద్యాల , బషీరాబాద్ , దౌల్తాబాద్ మండలాలకు చెందిన తహసిల్దార్ లు ఉన్నారు.

## విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

-మండల విద్యాధికారి హరిచందర్

పరిగి, జూలై 24 (ప్రజాజ్యోతి):
పరిగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైన రాపోల్, చిట్యాల్ పాఠశాలలను బుధవారం మండలం విద్యాధికారి హరిచందర్ పర్యవేక్షించారు. ఇందులో భాగంగా మండల





అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు సమావేశంలో విద్యాధికారి హరిచందర్ మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థుల హాజరు ఎక్కువగా ఉండేవిధంగా చూడాలని, అలాగే విద్యార్థులకు చక్కని భోధన అమదించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత అలాగే పరిశుభ్రత పాటించి ఆరోగ్యకరమైన ఆహారము వడ్డించాలని అన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారుచేసే భాధ్యత ఉపాధ్యాయులది అని అన్నారు. ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమావేశంలో విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులదే అని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మధ్యాహ్న భోజన కార్యక్రమం, నెలవారీ షెడ్యూల్ ప్రకారం తరగతి వారిగా పాఠ్యాంశాలు, ఆన్లైన్ విద్యార్థుల అటెండెన్స్ అన్ని కార్యక్రమాలు సమర్థవంతంగా జరగాలని మండల విద్యాధికారి హరిచందర్ సూచించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వికారాబాద్ ప్రతినిధి,జూలై 24(ప్రజా జ్యోతి):
వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి కేకు కట్ చేసి బిఆర్ఎస్ కార్యనిర్వాహక



అధ్యక్షుడు, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, నాయకులు పాతూరు రాంరెడ్డి, కమాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయకుమార్, మేక చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసన్న, అశోక్, పురుషోత్తం రెడ్డి, సుభాన్ రెడ్డి ఇతర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పూలెకోన గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బోనాల సంబరాలు

హైదరాబాద్, జూలై 25 (ప్రజా జ్యోతి) : పురానాపూల్ లోని పూలెకోన గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆషాఢమాస అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురానాపూల్లోని సహకార సంఘం ప్రాంగణంలో గల మాతేశ్వరికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ, పూజలతో పాటు సంప్రదాయ బద్ధంగా తొట్టెలను, బోనాలను సమర్పించి గీత కార్మిక కుటుంబాలు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అనంతరం గౌడమరం ప్రాంగణంలో గౌడ కులస్థులు బోనాల సమ్మేళనం, ప్రసాదాల వితరణ



తదితర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలెకోన గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొత్త నవీన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిర్మల నీలకంఠం గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్రా భాస్కర్ గౌడ్, ప్రతినిధులు చంద్రశేఖర్ గౌడ్, మాణిక్యం గౌడ్, ప్రవీణ్ గౌడ్, బి.అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పీ.అశోక్ గౌడ్, శివగౌడ్, జి.రాజు, మనుజెందర్ గౌడ్, శ్రీనాథ్ గౌడ్, గౌడ కార్మికులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆత్మ స్థైర్యం దెబ్బతినేలా స్మిత సభర్వాల్ మాట్లాడడం తగదు

-పోలీసులకు ఫిర్యాదు చేసిన వికలాంగులు

తాండూర్ జులై 24 ప్రజా జ్యోతి:- వికలాంగుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా స్మిత సభర్వాల్ మాట్లాడడం తగదని వికలాంగుల హక్కుల పోరాట కమిటీ కలెక్టర్ మాటలను తప్పు పట్టింది.
వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పే వరకు మా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.
భారత రాజ్యాంగం కల్పించిన వికలాంగుల రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్ కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.
వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు జె దశరథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
బుధవారం రోజు తాండూర్ పట్టణంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జె దశరథ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పేరు ప్రఖ్యాతలు ఉన్న అధికారి స్మిత సబర్వాల్ కేంద్ర ప్రభుత్వ సర్వీస్లో వికలాంగులకు కల్పించే రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారంకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు సైతం ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని ప్రశ్నించారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని అంగవైలక్యం కలిగిన అనేక మంది సమాజంలో రాణిస్తున్నరన్నారు. ఆమెపై 2016 ఆర్ పి డబ్ల్యు డి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని




డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించి ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి సుమోటగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కే సావిత్రమ్మ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, %ఞూ=ూ% డిపిఆర్ఎస్ సభ్యులు బండారి అశోక్, మ్యతారి గణేష్ ఎండీ షబ్బీర్, తదితరులు ఉన్నారు.

## ఆంగ్లం ఉపాధ్యాయురాలు వేతనం మాత్రం గంగ్యాడ.

-డిప్యూటేషన్ పై ఎస్సీఈఆర్టీలో వీధులు...?
-లేని కొరతను సృష్టించిన ఉన్నతాధికారు...?
-పాఠశాల ప్రారంభమై నెల అయిపోతున్న అందుబాటులో లేని ఆంగ్లం ఉపాధ్యాయురాలు.
-విద్యార్థుల భవిష్యత్తుపై చెలగాటమాడుతున్న సంబంధిత అధికారులు.
-ఆంగ్లం బోధ ఉపాధ్యాయురాలు పోస్టుకు ఇంతలో న్యాయం జరుగుతదా...?
-ఆంగ్లం ఉపాధ్యాయురాలు తిరిగి గంగ్యాడ పాఠశాలకు పంపాలంటున్న చైర్మన్,విద్యార్థి తల్లిదండ్రులు.
-81 మంది విద్యార్థుల భవిష్యత్తు ఇంగ్లీష్ టీచర్ పై ఆధారపడి ఉంది.

నవాబుపేట్ జూలై 24 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న తరుణంలో ఉపాధ్యాయుల యొక్క బదిలీలు కూడా రావడం ఈ బదిలీల వల్ల ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతున్నదని నవాబుపేట్ మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ యొక్క కొరత మనకుకనబడుతున్నది. గత నెల జూన్ 24వ తేదీన జరిగిన బదిలీపై వచ్చిన ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు లత గంగ్యాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించేందుకు జాయినింగ్ అయ్యి ఇప్పటివరకు పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తీవ్ర



ఆందోళనలకుగురవుతున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను సిద్ధపరుస్తూ ఉన్న తరుణంలో ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కూడా లేకుండా చూడవలసిన బాధ్యత ఉన్నత అధికారులదని గ్రామస్తులు అంటున్నారు. ప్రస్తుతం సమాజంలో ఒక మనిషి ఎలాంటి ఉద్యోగం చేయాలన్న ఆంగ్లం కచ్చితంగా వచ్చి ఉంటేనే తప్ప తన జీవన విధానం కొనసాగించడంలో అనేక సమస్యలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆంగ్లం మనిషికి ముఖ్యమని తెలుసుకున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో ఉన్న బోధనను ఇంగ్లీష్ మీడియం కు మార్చడం ఎంతో గర్వించదగిన విషయమని తెలిపారు. గంగ్యాడ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జూన్ 24న ఆంగ్లం ను బోధించేందుకు లతా ఉపాధ్యాయురాలు జాయినింగ్ అయి ఇప్పటివరకు పాఠశాలకు రాకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆరా తీస్తే ఆ యొక్క ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్ పై ఎస్సీఈ ఆర్టీలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుసుకోవడంజరిగిందన్నారు. ఉద్యోగ నియామకం గంగ్యాడ గ్రామంలో అయితే డిప్యూటేషన్ పై ఆమె వెళ్లడం తీరని లోటుగా కనబడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనం మాత్రం ఇక్కడ తీసుకుంటూ ఉద్యోగం అక్కడ చెయ్యడం ఆమెకు అనుకూలంగా ఉన్న విద్యార్థులు మాత్రం తీవ్ర నష్టం ఎదుర్కోవడం జరుగుతుందని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆంగ్లం బోధించాలంటే ఆ యొక్క సబ్జెక్టులో నైపుణ్యం కలిగిన వారే విద్యార్థులకు న్యాయం చేయగలరు కానీ వేరే ఉపాధ్యాయులచే బోధిస్తే సరైన న్యాయం జరగదని ఎందుకు ఇలా తీరని నష్ట అనే విద్యార్థులకు కలిగించే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఉన్న సమయంలో లేని కొరతను సృష్టించిన విధానము పై విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేని కొరతను సృష్టించి విద్యార్థుల యొక్క జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు...? నేటి ఈ విద్యార్థిలే రేపటి భవిష్యత్ తరంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే ఆంగ్లం విద్యభ్యాసన వారికి సరైన రీతిలో బోధించే ఉపాధ్యాయురాలు ఉండాలని కోరారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు పైన గడుస్తున్న ఇప్పటివరకు ఇప్పటివరకు ఆంగ్లం బోధించేవారు లేక విద్యార్థులు సబ్జెక్టులో వెనుకబడిపోయిన ఈ సమయాన్ని తిరిగి సమయాన్ని ఇవ్వగలరా అని ప్రశ్నిస్తున్నారు.ఈ విధంగా ఆంగ్లం టీచర్ లేకపోతే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫైనల్ పరీక్షల్లో విఫలమయ్యే అవకాశం కూడా ఇప్పటినుంచే వారిపై ప్రభావం చూపిస్తుందని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అంటున్నారు. ఆంగ్లంను వేరే ఉపాధ్యాయులు బోధించినా ఆ సబ్జెక్టుకు సరైన న్యాయం జరగదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. 81 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలను ఈ ఆంగ్లం ఉపాధ్యాయురాలు లేని కొరత కొట్టొచ్చినట్లు కనబడుతుంది అన్నారు. డిప్యూటేషన్ పై వెళ్లిన ఈ ఉపాధ్యాయురాలను తిరిగి గంగ్యాడ గ్రామంలోని పాఠశాలకు పంపాలని పాఠశాల చైర్మన్ మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరారు. నేటి పౌరులే రేపటి దేశ భవిష్యత్తు కాబట్టి ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి లేని కొరతను సృష్టించిన సంబంధిత అధికారులు ఉపాధ్యాయురాలు కొరత లేకుండా తిరిగి ఆంగ్లం బోధించేందుకు ఉపాధ్యాయురాలు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరారు. ఎందుకంటే ఆంగ్లం అనేది తప్పనిసరి పరిస్థితిలో ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న వాటన్నిటిని నీరుగార్చే విధంగా సంబంధిత అధికారులు ఉండకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అన్నిటిలో ముందుండే విధంగా సంబంధిత అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలని గంగ్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు విద్యార్థులకు తల్లిదండ్రులు కోరారు.

## అర్హులైన నిరుపేదలకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలి

- జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి
- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా
- తహసిల్దార్ అయ్యప్పకు వినతి అందజేసిన బిజెపి నాయకులు

యాచారం,, జులై 24 (ప్రజాజ్యోతి):
అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో అ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్ల కార్డులు ప్రదర్శించి ధర్నా, నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ అయ్యప్పకు వినతి అందజేశారు. నిరసనలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల కొలమానంగా రేషన్ కార్డులు ఇవ్వాలని పేద ప్రజలు భావిస్తారని గత 10 ఏళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా అధికారంలోకి రాగానే వెంటనే రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రేషన్ కార్డులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం ఇతర సంక్షేమ పథకాల లబ్ధి కోసం దరఖాస్తులు చేసుకోవాలని చెప్పి నాలుగు నెలలు అవుతుందని ఇప్పటికీ ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా ప్రభుత్వానికి ఇప్పటికి ఆలోచన కరువైందని అన్నారు. ఇప్పటికీ రైతులు, పేద ప్రజలు ఆందోళన చెందుతున్నారని రైతు రుణమాఫీ కోసం రేషన్ కార్డుల లింకు పెట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు. పేద ప్రజలందరి పక్షాన రేషన్ కార్డులు ఇవ్వాలని బిజెపి పార్టీ కోరుతుందని అన్నారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు ఇచ్చే కార్యాచరణను చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, నాయకులు నాగని యాదయ్య, పగడాల శ్రీశైలం, రాయికంటి విజయకుమార్, శాంతి కుమార్, పల్లపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగవైకల్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

బొమ్రాస్పేట్ జులై 24 ప్రజా జ్యోతి: బొమ్మారాస్ పేట్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వే పై ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి, ఎంఎల్ హెచ్ పీ, సూపర్ వైజర్ లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి వచ్చిన సిబ్బందిని ఉద్దేశించి విసి ద్వారా కార్యదర్శి మాట్లాడుతూ..గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్ర స్థాయిలో ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించినట్లయితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని





ఆమె అన్నారు. అంగవైకల్యంతో పాటు శారీరక , మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుంది ఆమె అన్నారు. బొమ్మరాస్ పేట్ ను రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందున ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని పనిచేసి ఆదర్శంగా మిగిలిపోవాలని ఆమె సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అంగవైకల్యంతో ఇబ్బంది పడే పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పేదరికంతో ఉండే కుటుంబాలకు ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ధి పొందుతారని ఆయన అన్నారు. చిన్న వయసులో వ్యాధిని గుర్తించినట్లయితే శస్త్ర చికిత్సల ద్వారా వైకల్య సమస్యలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. ఆశ, అంగన్వాడి వర్కర్లు సర్వే నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.
అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యుత్తు, ఫర్నిచర్ కి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎం హెచ్ ఓ పల్వాన్ కుమార్, డిఐఓ బుచ్చిబాబు, డాక్టర్ రవీందర్ యాదవ్, డాక్టర్ శివరాజ్, డాక్టర్ హేమంత్ లు పాల్గొన్నారు.

## క్రీడా ప్రోత్సాహం విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడాలి

– గెజిటెడ్ హెడ్మాస్టర్ నర్సింహా

**విద్యార్థులకు క్రీడా సామాగ్రిని సమకూర్చిన మ్యాథ్స్ టీచర్ నీరజ**

యాచారం, జులై 24 (ప్రజాజ్యోతి): పరిపూర్ణమైన శరీర సౌష్టవానికి ఆరోగ్యవంతమైన దేహ దారుడ్యానికి ఉపయుక్తంగా ఉండేవి క్రీడలేనని మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి హైస్కూల్ జిహెచ్ఎం నరసింహ అన్నారు. పాఠశాలలో గణితశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు నీరజా చంద్రశేఖర్ తన సొంత ఖర్చులు రూ. 15 వేలతో సమకూర్చిన క్రీడా సామాగ్రిని బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్న సంకల్పంతో ఉపాధ్యాయులు నీరజ



క్రీడా సామాగ్రిని సమకూర్చారని విద్యార్థుల క్రీడా అభ్యున్నతికి మంచి మనసుతో చేసిన ప్రోత్సాహం విద్యార్థులకు దోహదంగా ఉండాలని అన్నారు. అనంతరం పీఈటి మల్లేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు నిత్యం క్రీడలు ఆడడం వల్లే విద్యార్థుల్లో రక్తప్రసరణ చురుకుగా ఉంటుందని చురుకైన రక్తప్రసరణ ద్వారా విద్యార్థులు జ్ఞాపకశక్తిని పెంపొందించుకుంటారని అన్నారు. విద్యార్థులు క్రీడాభివృద్ధి కోసం దాతృత్వం చాటుకున్న నీరజ చంద్రశేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్ జోసెఫ్, భోజయ్య, గోపాల్, వెంకట్ రెడ్డి, సీతారాం జగదీష్ నీరజ శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**- 1,37,500 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన స్నేహితులు**

చేవెళ్ల జూలై 24(ప్రజా జ్యోతి):
ఇటీవల అకాల మరణం చెందిన ఎన్ను హరిశంకర్ రెడ్డి కుటుంబానికి బాల్య మిత్రులు అండగా నిలిచారు. చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఎన్ను హరి శంకర్ రెడ్డి ఇటీవలే మృతి చెందాడు.





విషయం తెలుసుకున్న తోటి చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000) పూర్వ విద్యార్థులు హరి శంకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. తోటి స్నేహితుని పిల్లల చదువుల కోసం 1,37,500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. తమ తోటి స్నేహితుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. హరిశంకర్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తేలి రవీందర్ రెడ్డి, మల్లేష్, జగన్ గౌడ్, సుభాష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్‌లోని డంపింగ్ యార్డును పరిశీలన

– టిఆర్ నగర్‌లోని ఎనిమాల్ కేర్ సెంటర్ పరిశీలన

– జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** బుధవారం రోజున జగిత్యాల జిల్లా ధరూర్ లోని డంపింగ్ యార్డును ఆర్డీఓ మధు సుధన్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ప్రతి ఇంటి నుండి సేకరించడం జరుగుతున్నదని తెలిపారు. పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్డు ద్వారా క్రాప్ డీలర్లకు అమ్మాలని సూచించారు. పొడి చెత్త అనేది ప్లాస్టిక్, గాజు ఇతర భూమిలో కలవని చెత్త అని పేర్కొన్నారు. తడి చెత్త అనేది కూరగాయల వెస్ట్ అని దానితో కంపోస్టు గాని, వర్మీ కంపోస్టు గాని తయారు చేయించాలని తెలిపారు. డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించాలని అధికారులని ఆదేశించారు.అనంతరం జిల్లాలో వీధి కుక్కల బెడద తగ్గించుటలో భాగంగా టీ.ఆర్ నగర్ జగిత్యాల లో నిర్మించిన ఎనిమల్ కేర్ సెంటర్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి బర్త్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ మధు సుధన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

– ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ జూలై 24 (ప్రజా జ్యోతి)** నిత్యం మనం పోషకాలతో ఉన్న ఆహారం తీసుకుంటేనే జీవన మనుగడ కొనసాగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హెల్తీ ఫుడ్, అన్ హెల్తీఫుడ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వందేళ్లు జీవించారని ఈ కాలంలో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల ఆయుషు తగ్గిపోతుందన్నారు. ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మానవ మనుగడకు ప్రమాదం తప్పదన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు అన్ హెల్తి ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించడంతో విద్యార్థుల్లో చైతన్యం వెల్లి విరుస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు తీసుకునే పౌష్టికాహారంతో ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఎక్కువగా జంక్ ఫుడ్ లకు అలవాటు పడుతూ తమ ఆరోగ్యాలను కాపాడుకోలేక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థులు చిన్నతనంలోనే కళ్లద్దాలను వాడుతున్నారని, ఉబకాయంతో ఎంతోమంది విద్యార్థులు బాధపడుతున్న సంఘటనలు రోజురోజుకు పెరిగి పోతున్నారని తెలిపారు. మనం తీసుకునే ఆహారం విషయంలో ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థులకు రోజూ అరటి పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలను అందించాలని కుర్కురేలు ఐస్ క్రీములు, చాక్లెట్లతో పాటు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులు వివిధ వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం





**(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట జూలై 24** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ ఆంధ్ర విడిపోయినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆంధ్రకు నెరవేర్చినప్పుడు తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గాని స్టీల్ ప్లాంట్లకు గాని నిధులు విడుదల చేయలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను కూడా పట్టించుకోలేదన్నారు. ఆంధ్రలో వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇస్తే తెలంగాణలో ఒక్క జిల్లాకు కూడా నిధులు ఇవ్వలేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ పేరే లేదన్నారు. 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడం బిజెపి దివాలా కోరుతనానికినిదర్శనం అన్నారు. మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ఏం ముఖం పెట్టుకొని తెలంగాణ ప్రజలకు సమాధానం ఇస్తారని అన్నారు.స్థానిక ఎన్నికలలో ప్రజలు బిజెపి కార్యకర్తలకు నాయకులకు గుణపాఠం చెప్తారని అన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన గుర్రం మహేష్ మందాటి లక్ష్మణులను సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్,జిల్లా కార్యదర్శి లింగం గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ కిసాన్ సెల్ కార్యదర్శి వంగ మల్లారెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఏలూరి రాజయ్య, బండారు బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గుండాటి రామ్ రెడ్డి, సుడిద రాజేందర్, కొత్తపెల్లి దేవయ్య, చెన్ని బాబు,రవి, మిండే శ్రీనివాస్,కార్తీక్ గౌడ్,దండు శ్రీనివాస్, బాలయ్య, ఎండి ఇమామ్, నవీన్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, జులై ,24 (ప్రజా జ్యోతి) :**యువతకు స్ఫూర్తి యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపీటీసీ సూరా శ్యామ్, లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించి యువతకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు అని కొనియాడారు. అనేక ఐటి పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసిన మహోన్నత నేత అని కొనియాడారు వేల కోట్ల రూపాయలతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని సంకల్పంతో పరిశ్రమలను నెలకొల్పారని అంతేకాకుండా తండ్రికి తగ్గ తనయుడిగా రాణించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాప్రపంచ దేశాలను సైతం మెప్పించి తెలంగాణకు పరిశ్రమలను తెచ్చిన నేత కేటీఆర్ అనిఅన్నారు. ముందు ముందు యువతకు స్ఫూర్తిగా నిలిచి రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామా రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపెల్లి గుణపతి, రేవెల్లి తిరుపతి, పసిడ్ల సంపత్, శీలం శంకర్, గొట్టం మహేష్, సాజిద్, మమ్మద్ రఫీక్,బోయిని రాజమల్లయ్య, గందే మల్లికార్జున్, సతీష్, ఆరపల్లి రాకేష్, కాంపల్లి రాజు, బైరగోని ప్రభాకర్ గౌడ్, లతోపాటు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.బుధవారం రోజున మెట్ పల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ప్రతి రోజు ఎన్ని ఓ.పి.లు చూస్తున్నారు అని డేటానీ అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను, ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందిస్తున్నారా, రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని వైద్యులకు సూచించారు. పేషేంట్లకు అందించే ఆహారం నాణ్యమైనది గా ఉందా అని వంట రూమ్ ను తనిఖీ చేసి వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషేంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, డిప్యూటీ డియం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులను అవమాన పరిచిన

# స్మితా సబర్వాల్‌ని వెంటనే డిస్మిస్ చెయ్యాలి

– ఖానాపురం లక్ష్మణ్ మాదిగ

– మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు డిమాండ్



**ప్రజా జ్యోతి ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 24** సకలాంగులతో పాటు వికలాంగులు కూడా సమానంగా ఉండాలని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి సమాన హక్కుల్ని భారత రాజ్యాంగాన్ని తెలపడం జరిగిందని సమానంగా అన్ని వర్గాలకు సమానత్వంతో పని చేసే ఐఏఎస్ అధికారులలె నాని ఈ విధంగా మాట్లాడడం బాధాకరంగా ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం చెందిన మాదిగ ఎంఎస్పి అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక విద్య ఉద్యోగ సామాజిక రంగాల్లో సకలాంగుల్లో ఉండే సామర్థ్యం వికలాంగులకు కూడా సమానంగా ఉండాలని అది సాధ్యమవుతుందని వారి యొక్క ఆత్మ సైర్యాన్ని పెంపొందించే భారతదేశ సర్వీసులో ఉన్న ఐఏఎస్ అధికారి అయినా స్మిత సబర్వాల్ ఈ విధంగా మాట్లాడి వికలాంగుల సమాజాన్ని అవమానించడం సరైంది కాదని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో డిమాండ్ చేస్తున్నాము.ఆమె చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బహిరంగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

– సింగరేణి ఆర్జీవన్ జిఎం శ్రీనివాస్




**గోదావరిఖని , జులై 24 (ప్రజాజ్యోతి)** సింగరేణి అధికారులు కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని చింతల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆర్.జి. 1జి.డి.కే ఓసి 5 లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటిన్ (హెచ్ఈసి హెచ్) హెచ్.ఈ.ఎం.ఎం వాషింగ్ పాయింట్ లను ఆర్.జి. 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సిఅండ్ ఏం డి ఎన్. బలరాం కార్మికుల సంక్షేమం కోసం జిడికే ఓసి 5ఉద్యోగుల కోసం పాత క్యాంటిన్ ను ఆధునీకరించామని, సుమారు రూ.13 లక్షల వ్యయంతో క్యాంటిన్,రూ.50 లక్షల వ్యయంతో హెచ్.ఈ.ఎం.ఎం వాషింగ్ పాయింట్ ను ప్రారంభించినట్లు జయం చెప్పారు.డంపర్లు, డోజర్లు, శావేల్స్ తదితర భారీ వాహనాలను చేసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.యాజమాన్యం నిర్థేశించిన ఉత్పత్తి లక్ష్యాలను జి.డి.కే ఓసి5 ప్రతి నెల 100 శాతం సాదిస్తుందని, ఇదే స్ఫూర్తితో అందరు కలిసి కట్టుగా రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, మేనేజర్లు రామస్వామి,అనిల్ గబాలే, సేఫ్టి అధికారి పోనోగోటి శ్రీనివాస్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్,సివిల్ ఏజిఏం నాగేశ్వర్ రావు,డి.వై.ఎస్.సి వరప్రసాద్,ఫిట్ సెక్రటరి ప్రభు దాస్,పిట్ ఇంజనీరు ఎన్.వి. రావు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక, సామజిక అభివృద్ధికై మహిళా శక్తి పథకము

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి

– మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి





**జగిత్యాల ప్రతినిధి : జులై 24 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల మున్సిపల్ సమావేశ మందిరం యందు బుధవారం రోజున మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మహిళా సంఘ సభ్యులతో మహిళా శక్తి కార్యక్రమముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తామని అన్నారు. మహిళా క్యాంటీన్‌లతోపాటు స్త్రీనిధి లింకేజ్, బ్యాంకులింకేజ్ ల ద్వారా నిధులు సమకూర్చి మహిళలు ఆర్థకంగా ఎదిగేందుకు రుణసదు పాయం కల్పిస్తామన్నారు. రాబోయే సం,,లో ఒక 11 కోట్ల రుణ సదుపాయము కల్పించాలని, ఇట్టివి వ్యాపారాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని, మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలని, సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించలని, వడ్డీ లేని రుణాలపై అవగాహన కల్పించాలని, ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి 2 లక్షల భీమా సౌకర్యం (స్త్రీనిధి), ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ప్రమాద భీమా 10 లక్షలు, వ్యాపారమునకు సంబంధించి నైపుణ్యాలను, మార్కెటింగ్, బ్రాండింగ్ డెవలప్ చేయుట, అమ్మ ఆదర్శ స్కూల్ లలో వి.ఓ ప్రెసిడెంట్ ద్వారా స్కూల్ బిల్డింగ్ రిపేర్లు చేయించడం, మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేయించడం, స్కూల్ యూనిఫామ్స్ మరియు అంగన్వాడి పిల్లల యూనిఫామ్స్ ,ఇతర ప్రైవేట్ కంపెనీల ఉద్యోగుల యూనిఫామ్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల యూనిఫామ్స్ ను స్వయం సహాయక సంఘ మహిళల ద్వారా కుట్టించడం, డ్వాక్రా బజార్లు ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, మీసేవా సెంటర్లు (బ్యాంకింగ్ జనరల్ లావాదేవీలు,%ూ౦+% ల ఆర్థిక లావాదేవీలు), జిల్లా కు ఒక క్యాంటీన్ (ప్రభుత్వ ఆసుపత్రి ) మహిళలచే నిర్వహించేల చేయడం, ఫుడ్ సెక్టార్/ నాన్ ఫాం సెక్టార్ లో మహిళలను మహిళా శక్తి పరిధిలోకి తీసుకురావాలని, సర్వీస్ సెక్టార్ లలో బ్యాంకు మిత్ర, పశుమిత్ర, కృషి మిత్ర లను గుర్తించి శిక్షణ ఇచ్చి సంబంధిత రంగాలను నిర్వహించేలా చేయడం వంటివి చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జెడ్.పి సి.ఈ.ఓ రఘువరన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మెప్మా ఎ.ఓ శ్రీనివాస్ గౌడ్, డి.యం.సి సునీత, టి.యం.సి రజిత, మెప్మా రిసోర్స్ పర్సన్ లు, తదిపతరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

పడకేసిన పారిశుద్యం కథనానికి స్పందించిన అధికారులు



**కొడిమ్యాల, జూలై 24,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో 'పడకేసిన పారిశుధ్యం' అనే కథనం బుధవారం రోజున 'ప్రజాజ్యోతి' దినపత్రికలో వెలువడగా అధికారులు స్పందించి డ్రైనేజి క్లినింగ్,పిచ్చి చెట్లు తొలగించడం పారిశుద్య నిర్వహణ మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కొడిమ్యాల,జూలై 24,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బారాసా అధ్యక్షుడు పులి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రైతు బంధు అధ్యక్షుడు అంకం రాజేశం,పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తంగళ్ళపల్లి జూలై 24 (ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ.. ఉదయాన్నే మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం మండెపల్లి ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో వృద్ధులతో కలిసి భారీ కేక్ కట్ చేయడం జరిగిందన్నారు. వారికి పండ్లు పంపిణి చేసి, మధ్యానం భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, మాజీ ఎంపీపీలు పడిగెల మానస రాజు, పూసపల్లి సరస్వతి, ఏఎంసి మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్ రెడ్డి, మాజీ సర్పంచులు గణప శివ జ్యోతి, వలగొండ వేణుగోపాల్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ సద్ద రోజా, కందుకూరి రామ గౌడ్, క్యారం జగత్, భానుమూర్తి, తిరుపతి, రమేష్, విజయ్, బుస్స లింగం, ముత్యం రెడ్డి, బండి జగన్, జంగపల్లి బిక్షపతి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా విద్యా వారోత్సవాలు



**కొడిమ్యాల,జూలై 24,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ విద్యా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జెడ్ పి ఉన్నత పాఠశాలలో మూడో రోజు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర హాజరై మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు మన్మథ రెడ్డి, అంజయ్య, క్రాంతి కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాన్ఫరెన్స్ హాల్, ఓపెన్ జిమ్ ప్రారంభం

కొత్తగూడెం, జూలై 24, ప్రజాజ్యోతి:
జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాలును మరియు ఓపెన్ జిమ్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. బుధవారం హేమచంద్రాపురం లోని పోలీస్ఈ హెడ్ క్వార్టర్ లో ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఆయన





పాల్గొని మాట్లాడారు. .జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది వివిధ సందర్భాలలో సమావేశమయ్యేందుకు వీలుగా కాన్ఫరెన్స్ హాలును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. .జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి చెందిన అధికారులు మరియు సిబ్బందికి వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పోలీసు అధికారుల విశ్రాంత భవనాన్ని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్ మరియు సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, సత్యనారాయణ, నాగరాజు రెడ్డి, జితేందర్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారేపల్లి పి హెచ్ సి నీ, సి హెచ్ సి గా మార్చాలని ఐద్వా. వ్యకాస డిమాండ్.

కారేపల్లి, జూలై 24 ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా ,వ్యకాస మండల కార్యదర్శిలు కొండబోయిన ఉమావతి, నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యధిక మంది గిరిజన, ఇతర పేదలు నివాసముండే ఏజెన్సీ మండల%శీ% కారేపల్లి ప్రభుత్వ హాస్పటల్ 8 బెడ్లు, ఇద్దరు డాక్టర్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా కొనసాగుతుందని, రోజు వారి200 నుండి 300 వరకు రోగులు



వైద్య%శీ% పొందుటకు వస్తున్నారని, మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేట్ చేసి 50 పడకల హాస్పటల్ గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీజన్ వ్యాధులు ప్రబులుతున్న సందర్భంలో రోగులకు మందులు సక్రమంగా లేవని, ప్రైవేటు మందుల షాపులలో కొనుగోలు చేయాల్సి వస్తుందని, అన్ని రకాల మందులు ప్రభుత్వం తక్షణమే సప్లై చేయాలని వ డిమాండ్ చేశారు. అంతేకాక ఖాళీగా ఉన్న పోస్ట్ లు వెంటనే భర్తీ చేయాలని ,పల్లె దావఖానాల్లో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు . సర్వే చేసిన వారిలో చిత్తారు రమాదేవి, వై పద్మ, జి .కళ్యాణి, కే రమ్య,సిహెచ్ శ్రావ్యశ్రీ,పి. నాగేశ్వరరావు, బి. శ్రీనివాస్, తదితర మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి బుధవారం నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి :మండల విద్యాశాఖ అధికారి మోదుగు సామ్సన్

చింతకాని జులై 24 ప్రజా జ్యోతి
ప్రతి బుధవారం చింతకాని మండల విద్యాశాఖ అధికారి గౌరవ మోదుగు శాంసన్ గారి పర్యవేక్షణలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరుగుతోంది, దాన్లో భాగంగా ఈరోజు ఉదయం చింతకాని మండల పరిధిలోని హై స్కూల్ ఆవరణలో గల లచ్చగూడెం భవిత కేంద్రం లో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపుకు శారీరక మరియు పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి వైకల్యాలతో బాధపడుతున్న 19 సంవత్సరాలలోపు చిన్నారులు వారి తల్లిదండ్రులతో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు, ఈ కార్యక్రమంలో లచ్చగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోటి కన్యాదానం శశి కుమార్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు శారీర క వై కల్యం గల చిన్నారులకు నిర్వహిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ క్యాంపుకు ప్రతి బుధవారం తమ పిల్లలను తీసుకుని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో శారీరక వైకల్యం బాధపడుతున్న బాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, మరియు . ఫిజియోథెరపీ వైద్యురాలు శ్రీమతి వి. వసంత, లచ్చగూడెం అంగన్వాడి పాఠశాల ఉ పాధ్యాయురాలు శ్రీమతి గూని రమాదేవి,మరియు దివ్యాంగ బాలబాలికల మండల ఉపాధ్యాయుడు, కవి కొండల శ్రీనివాస కృష్ణారావు ఐఈ ఆర్ పి, భూక్యా దస్లి కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- -రోగులతో మర్యాదగా నడుచుకోవాలి
- -విధుల్లో ఉన్న వైద్యులు రోగుల సమస్యలను తెలుసుకోవాలి
- -ప్రభుత్వ వైద్యంపై మరింత నమ్మకం కలిగేలా వ్యవహరించాలి
- -వైద్యశాలలో మరమ్మతులు త్వరలో పూర్తి
- -పరికరాలు అవసరమైతే వెంటనే మంజూరు
- -సిబ్బంది అవసరమైతే త్వరలో భర్తీ
- -వైద్యశాలలో ప్రతి గది పరిశీలన
- -వైద్యులు, సిబ్బందికి సూచనలు, సలహాలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:
గుదిలోపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హెచ్చరించారు. బుధవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. వైద్యశాలలోని ప్రతి గదిని సందర్శించి వైద్యులు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో మరమ్మద్దులను త్వరలోనే పూర్తి చేస్తామని, పరికరాలు అవసరమైతే వెంటనే మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా వైద్యశాలలో సిబ్బంది కొరత ఉంటే వాటిని సైతం త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రూఫ్ రిపేర్, ల్యాబ్, ఫార్మసీ, వార్డులలో మరమ్మత్తులు, ఎలక్ట్రికల్, బిల్డింగ్ రిపేర్లు చేయాల్సి ఉందని వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కోరం కనకయ్య తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వైద్యశాలలో ఒక్క నెలరోజుల్లో అన్ని సమస్యలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యశాలలో సిబ్బంది రోగులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసిందని, ఇకనైనా వారి ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో వచ్చే వారికి కావాల్సిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. వైద్యశాల పరిసరాలలో శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు వహించాలని, వాటి వల్ల దోమల సంచారం పెరిగి జ్వరాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని





అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా విధుల్లో ఉన్న వైద్యులు రోగులను ఎప్పటికప్పుడు పరిశీలించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కోట రవికుమార్, వైద్యులు డా. హర్షవర్ధన్, డా. బన్సీ, డా. రామ్ నివాస్, వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, వైద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్ ) జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, కౌన్సిలర్లు జెకె శ్రీను, తోట లలిత శారదా, కడకంచి పద్మ, సంద బిందు, చీమల సుజాత, వాంకుడోత్ తార, కో - ఆప్షన్ సభ్యుడు మసూద్ రబ్బు, జిల్లా నాయకులు లక్కినేని సురేందర్, నాయకులు సిలువేరి సత్యనారాయణ, దేవీలాల్





నిర్వహించారు. పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద గల ఐత ఫంక్షన్ హాల్ నందు తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డిండిగల రాజేందర్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏకైక ఆశయంగా ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదంతొక్కుతున్న కార్య దక్షుడు కేటీఆర్ అని అన్నారు. తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేగుచుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేకూర్చాలని కోరారు. ఆగమైపోతుందనుకున్న హైదరాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరుగని శ్రామికుడు కేటీఆర్ అని కొనియాడారు. ఐటీ మంత్రిగా కేటీఆర్ సేవలు ఎనలేనివని, వారి హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా వైస్ నాయక్, ఎర్రబెల్లి కృష్ణయ్య, పరుచూరి వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పీవీ కృష్ణారావు, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, నారపాక వసంతరావు, ఆదూరి రవి, చాంద్ పాషా, సన రాజేష్, సర్దార్, వంగ సునీల్, కడగంచి వీరస్వామి, శ్రీకాంత్, గడ్డి శ్రీను, గండమల్ల రామకృష్ణ, బి సత్యనారాయణ, జయరాం, కత్తి కాంతారావు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, గంద్రతి చంద్రావతి, నారాయణమ్మ, భవాని, మునిగంటి శివ, లలిత్ పాసి, నెమలి నిఖిల్, దేరంగుల కుమారస్వామి, పాలడుగు రాజశేఖర్, ఈదుల ముత్తయ్య, కుక్క రాము, ఇమ్రాన్, నీలం రాజశేఖర్, కొండ్రు రవికాంత్, చిన్నారి, ఇంతియాజ్, రామ్ లాల్ పాసి, అశ్వక్, బబ్లు, ఇమ్రాన్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, బోడ బాలు నాయక్, దేరంగుల పోశం, దాస్యం ప్రమోద్, యలమద్ది రవి, ఘాజి, పొడుగు సుగుణ, మూడు హనుమాన్, సురేష్, రమేష్, నరేష్, ప్రసాద్, కుమార్, ఉపేందర్, లస్కర్, పూదూరి లక్ష్మీనారాయణ, కమురుద్దీన్, రామ్ నాయక్, అజ్మీర్ నాగేందర్, శివకృష్ణ, భూక్య బాలకృష్ణ, కుమ్మరి కిరణ్ కుమార్, భూక్య లాలు తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర సమయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి..

సైబర్ నేరాల పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి..
నూతన చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.. సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 24, ప్రజాజ్యోతి:
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విపత్కర సమయాల్లో నిరంతరం నేరస్తులను పట్టుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు.గుట్కా,మట్కా,జూదం,బెట్టింగు లాంటి అసాంఘిక





ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.భారీవర్షాల కారణంగా ఇబ్బందులకు గురైన ప్రజలకు అండగా నిలిచిన తీరు ప్రశంసనీయమన్నారు.భవిష్యత్తులో కూడా ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా అక్కడకు చేరుకొని ప్రజలకు అండగా ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు,సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి దొంగతనం కేసుల్లో కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## కారేపల్లి లో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

కారేపల్లి, జులై 24, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ కట్ చేసి , ప్రతి ఒక్కరికి స్వీట్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు, మాజీ వార్డ్ మెంబర్ ఎస్కే గౌసుద్దీన్, సీనియర్ నాయకుడు గంగరబోయిన సత్యనారాయణ, యువజన నాయకుడు గంగరబోయిన మురళి , కొప్పెర సాయి, భూక్యా అనిల్, అజ్మీర రాజేష్, దామెర్ల నాగరాజు, బట్టు కళ్యాణ్ ,కాకటి సాయి, అలగడి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంతలు పూడ్చిన మాజీ సర్పంచ్ తిరుపతిరావు

బోనకల్,జూలై 24,ప్రజాజ్యోతి: మండల పరిధిలోని ఆళ్లపాడు-బోనకల్ వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు పై గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది గమనించిన గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాజీ జెడ్పీటీసీ భానోత్ కొండా ఆర్థిక సహాయంతో బుధవారం శ్రమదానం చేశారు.రోడ్డుపై ఉన్న గుంతలను గ్రామ ప్రజలతో కలిసి కంకర,మట్టితో పూడ్చివేశారు.మాజీ సర్పంచ్ మర్రి



తిరుపతిరావు మాట్లాడుతూ బోనకల్ వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంతలతో కార్మికులు,ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని,వర్షం వస్తే గుంతల్లో నీరు ఉండి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.దీంతో శ్రమదానం చేసి సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన మాజీ జెడ్పీటీసీ కొండకి,మాజీ సర్పంచ్ తిరుపతిరావుకి గ్రామ ప్రజలు,వాహనదారులు ధన్యవాదాలు తెలిపి అభినందించారు.

## దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

తల్లాడ, జులై 24 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీలో సత్తుపల్లి శాసనసభ్యురాలు. డాక్టర్. మట్టా రాగమాయి దయానంద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు



ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు. పగడాల లచ్చిరెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి మురళీకృష్ణ. తాటి.అప్పారావు, దేవరపల్లి గణేష్. ఈలప్రోలు బసవయ్య, ఈలప్రోలు. భాస్కర్. భూక్య. వెంకటేశ్వరావు.మడిపల్లి బాబు పాల్గొన్నారు.

## చింతకానికి ప్రత్యేక అంబులెన్స్ సదుపాయం కావాలని వినతి పత్రం అందజేత

చింతకాని జులై 24 ప్రజా జ్యోతి
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చింతకాని మండలంలో ఉన్నటువంటి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రధాన డాక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చింతకాని మండలంలో గ్రామాల సంఖ్య ఎక్కువ అని, ముఖ్యంగా ఈ వర్షాకాలంలో వైరల్ జ్వరాలు




మరియు రైతు వారీగా విషపూరితమైన పాముకు కాటుకి గురైనటువంటి ప్రజలకి ఎప్పుడూ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, అలాగే రోజురోజుకీ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి . కాబట్టి వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని మా యొక్క హృదయపూర్వకంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## వరదల సమయంలో తీసుకోవలసిన చర్యలపై కళాశాల విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన సదస్సు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 24, ప్రజాజ్యోతి :
ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ కళాశాలల విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వరదల






సమయంలో లోతట్టు ప్రాంత ప్రజలను రెవెన్యూ సిబ్బంది అప్రమత్తం చేయాలని, అనంతరం పునరావాస కేంద్రానికి తరలించాల్సిన ప్రజలను గుర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉరుములు, మెరుపులు, వడగళ్ల వాన, కుంభవృష్టి ,బలమైన గాలులు మరియు వరదల్లో చేయవలసిన మరియు చేయకూడని పనులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.వరదల సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి జాగ్రత్తగా తీసుకోవాలి అనే అంశాలను తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలో వివరించారు.యువతకువరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి తగిన అవగాహన అవసరమని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన చర్యలపై తగిన శిక్షణ కల్పిస్తామని తెలిపారు.

## మద్యం నిషేధం పేరుతో రాష్ట్రాన్ని దోచేశారు

సొంత బ్రాండ్లతో వైకాపా నేతల దోపిడీ

మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ

లోతైన విచారణ తర్వాత ఇడికి సిఫార్సు

అసెంబ్లీలో ఎక్సైజ్ శాఖపై శ్వేతపత్రం విడుదల

నేరస్థుల పాలనతో పాలన భ్రష్టుపట్టిందన్న సిఎం చంద్రబాబు

లిక్కర్ స్కామ్ కారకులను వదిలిపెట్టొద్దు

అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,జూలై24 : ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మద్యం అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లోతైన విచారణ తర్వాత అవసరమైతే ఈ అంశాన్ని ఈడీకీ సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖపై బుధవారం శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేరస్థులు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు నేరాలమయమవుతాయి. నేరస్థుడే రాజకీయ నేత, సీఎం అయితే ఏం జరుగుతుందో గత ఐదేళ్లలో చూశాం. మేం విడుదల చేస్తోన్న 7 శ్వేతపత్రాలు చూస్తే రాష్ట్రం ఎంత నష్టపోయిందో తెలుస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. మద్యపాన నిషేధం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి.. అన్నీ మరిచారని విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలి. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారు. పొరుగురాష్ట్రాలతో పోలిస్తే ధరలు విపరీతంగా పెంచారు. అయినా మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయింది. అయినా, ఏపీలో ఆదాయం తగ్గింది. ఎందుకంటే పెరిగిన ఆదాయం వైకాపా నేతల జేబుల్లోకి వెళ్లింది. దేశంలో దొరికే లిక్కర్ ఏపీలో దొరకలేదు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారు. చెల్లింపు ఆలస్యం చేయడం, ఆర్డర్లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో వేధించారు. లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవి అమ్మితే అవే తాగి పరిస్థితికి తెచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం. పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేం దుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా చేసుకొని దోచుకున్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దీంతో ఆయా శాఖలకు దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటు ధరలో మద్యం లభించే విధంగా చూడటంతోపాటు డీఅడిక్షన్ సెంటర్లనూ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పు జరగకుండా ఉంటుంది. మంత్రులంతా వారి శాఖల్లోని అవకతవల్ని వెలికితీయాలి'అని చంద్రబాబు సూచించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్‌శాఖలో జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల మూడో రోజున బుధవారం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం ఎక్సైజ్‌శాఖపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.పాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్లలో చూశామని అన్నారు. కొంతమంది అవసరాలకు తప్పుచేస్తారు. కొంతమంది అత్యాశతో చేస్తారు. కొంతమంది డబ్బుల ఉన్మాదంతో తప్పు చేస్తారని, దీనివల్లే వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలని అన్నారు. పరిపాలన ప్రజల కోసం చేయాలని , సంక్షేమం, అభివృద్ధి బేరీజు వేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో మద్యం నిషేధిస్తామని హామీ ఇస్తునే విక్రయాలను విపరీతంగా పెంచారని ఆరోపించారు. క్వాలిటీ లేని మద్యం విక్రయించి కోట్లు దండుకున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. 64 శాతం నేరాల శాతం పెరిగిందన్నారు. ఐదు టాప్ బ్రాండ్ల కంపెనీలను తరిమేశారని , లోకల్ బ్రాండ్ల కంపెనీలు విపరీతంగా పెంచారని ఆరోపించారు. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో లిక్కర్ అక్రమాలపై సీఐడీ విచారణకు ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. శ్వేతపత్రంలో చెప్పినదానికంటే ఎక్కువ అక్రమాలు జరిగాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు 18వేల కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు పవన్ కళ్యాణ్. కేంద్ర బ్జడెట్ లో 15వేల కోట్లు వస్తేనే సంతోషించాం కానీ, 18వేల కోట్లు ఖజానాకు వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. లిక్కర్ స్కాంకు కారకులైన ప్రతి ఒక్కరిని శిక్షించాలని సీఎంను కోరారు. తప్పులు చేసినవారిని వదిలేస్తే మనకు మాట్లాడే నైతిక హక్కు ఉండదని అన్నారు. 20వేలు లంచం తీసుకుంటున్న సామాన్య ఉద్యోగిని శిక్షించగలుగుతున్న మనం.. ఇంత భారీ స్కాంకు పాల్పడ్డవారిని వదిలిపెట్టొద్దని అన్నారు.పెద్దోళ్ళు తప్పు చేస్తే శిక్షలుండవా అని సామాన్యుడు ఫీల్ అవ్వకూడదని అన్నారు.

### తెలుగులోనే అయ్యన్న పాత్రుడి ప్రసంగం

అమరావతి,జూలై24 : మారుతున్న కాలంలో మాతృభాషను మర్చిపోతున్న వేళ.. ఏపీ అసెంబ్లీలో చోటుచేసుకున్న అరుదైన ఘటన మాతృభాష ప్రేమికులకు మిక్కిలి సంతోషానిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాతృభాష ప్రాధాన్యతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నది.తెలుగు భాష గొప్పతనాన్ని అందరికీ తెలియజేయడంతో పాటు.. మాతృ భాష ప్రాధాన్యత తగ్గకుండా ఉండేలా అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టే సమయంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు పూర్తిగా తెలుగుభాషనే ఉపయోగిస్తూ కొత్త సంప్రదాయానికి నాందిపలికారు. శాసనసభలో బిల్లులు ప్రవేశపెట్టే సమయంలోనూ, ఆమోదం సమయంలోనూ పూర్తిగా తెలుగు భాషను ఉపయోగించాలనే ఉద్దేశంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన ప్రయత్నంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగులో ఆయన మాట్లాడుతుంటే సభలో మంత్రులు, ఎమ్మెల్యేలంతా ఆశ్చర్యపోయారు. ఒక్క ఆంగ్లపదాన్ని వాడకుండా అయ్యన్నపాత్రుడు రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని సంబంధిత మంత్రులను కోరడంతో పాటు.. బిల్లులు ఆమోదం పొందాయని ఆయన తెలుగులోనే ప్రకటించారు. జనసేన, వైసీపీ పార్టీలకు సంబంధించి విప్, శాసనసభ పక్ష నేతల నియామకాలకు సంబంధించిన సమాచారం తనకు అందిందంటూ ఆయన పూర్తిగా తెలుగులోనే చదివారు. రెండు పార్టీల నుంచి తనకు వర్తమనాలు అందాయంటూ అయ్యన్నపాత్రుడు చేసిన ప్రకటన ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం, బుధవారం సభలో ప్రవేశపెట్టిన బిల్లుల సందర్భంగా బిల్లులు ప్రతిపాదించే సమయంలోనూ, ఆమోదం పొందే సమయంలోనూ ఆయన పూర్తిగా తెలుగు భాషను ఉపయోగించారు. తాను ఈ సంప్రదాయాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తున్నానని.. సభ్యులంతా సహకరించాలని ఆయన కోరారు. అయ్యన్నపాత్రుడు చొరవతో బుధవారం సభలో కొంతమంది మంత్రులు, సభ్యులు సైతం ఎక్కువగా తెలుగులో మాట్లాడేందుకు ప్రయత్నం చేశారు. మంగళవారం సభలో విజయవాడలో ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మారుస్తూ ప్రతిపాదించిన బిల్లును సంబంధింత శాఖ మంత్రి సత్యకుమార్ ఆంగ్లంలో ప్రతిపాదించగా.. బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన పూర్తిగా తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేశారు.

## దారుణమైన ఆరోపణలు

పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని, ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు ప్రస్తావించ లేదని సీతారామన్ చెప్పారు. మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం వర్ధన్‌లో ఒక నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ మంగళవారంనాటి బడ్జెట్ లో మహారాష్ట్ర ప్రస్తావించలేదని అన్నారు. దాని అర్థం మహారాష్ట్రను నిర్లక్ష్యం చేసినట్టా? అని ప్రశ్నించారు. తన ప్రసంగంలో ఎక్కువ రాష్ట్రాల పేర్లు, మేజర్ ప్రాజెక్టుల పేర్లు ప్రస్తావనకు రానంత మాత్రాన భారత ప్రభుత్వ స్కీమ్‌లు, పథకాలు వాటికి వర్తించవని అర్థమా వరల్డ్ బ్యాంకు, ఏడీబీ, ఏఐబీ వంటి సంస్థల నుంచి పొందిన ఎయిడెడ్ అసిస్టెన్స్ ఆ రాష్ట్రాలకు వెళ్లవని అర్థమా? అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లు చోటుచేసుకోవడమనే అశంపై కాంగ్రెస్ పార్టీకి నిర్మలా సీతారామన్ సవాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావించిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని మంత్రి ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో పలు రాష్ట్రాల పట్ల వివక్ష చూపించారంటూ 'ఇండియా' కూటమి ఎంపీలు పార్లమెంటు ఆవరణలో బుధవారంనాడు నిరసనకు దిగారు. కుర్చీని కాపాడుకునే బడ్జెట్, విపక్షాపూరిత బడ్జెట్‌అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. విపక్ష నేతలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంపీ ఎంపీ డోలాసేన్ తదితరులు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.




## రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

ఆంధ్రప్రదేశ్‌లో కూడా వందశాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. అమరావతి రైల్వే




ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమతుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారని కేంద్ర మంత్రి తెలిపారు. 'తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగాయి. రాష్ట్రంలో రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయని కేంద్ర మంత్రి వివరించారు.సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కోసం గతంలో కేటాయించిన భూమికి బ్యాక్ వాటర్ సమస్య ఉందని, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిన తర్వాత నిర్మాణం ప్రారంభిస్తామని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. విజయవాడ ఏరుపాలెం నుంచి అమరావతికి కృష్ణనది మీదుగా రూ.2,047కోట్లతో 56కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. అమరావతి రైల్వే లైన్ కోసం నీతి అయోగ్ అనుమతి ఇచ్చిందని, ప్రాజెక్టు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. విజయవాడ నుంచి ముంబైకు వందే భారత్ సాధ్యం కాదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. తెలంగాణలో గడిచిన 10ఏళ్లలో 437 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం జరిగిందన్నారు. దేశంలో రూ.1.9లక్షల కోట్లతో రైల్వే సేఫ్టీ కోసం కేటాయింపులు చేసినట్లు ఆయన వెల్లడించారు. రైల్వే ప్రమాదాలు యూపీఏ హయాంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో 60శాతం తగ్గాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు.

## మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 12 మంది రైతు సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. అయితే, రైతుల్ని లోపలికి అనుమతించే విషయంలో గందరగోళం నెలకొంది. తనను కలిసేందుకు వచ్చిన రైతులను పార్లమెంటులోకి పర్మిషన్?ఇవ్వలేదని రాహుల్ ఆరోపించారు. వారిని తన కార్యాలయానికి తానే ఆహ్వానించినట్లు వెల్లడించారు. రైతులు కావడం వల్లే వారిని లోనికి పంపలేదన్నారు. రైతు సంఘాల నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికీ రైతులకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీకి పాదయాత్రగా వస్తామని చెప్పారు.

## ఆర్టీసిని ఆగంచేసిన చరిత్ర హరీష్‌ది

ఎండీగా పెట్టుకుని ఆర్టీసీని ఆగం చేశారని ఆరోపించారు. సమ్మె సమయంలో ఆర్టీసీ ఉండదని బెదిరించారని కార్మికులను బెదిరించారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మూడు వేల ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకొని నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అప్పుడు ఫైనాన్స్ మంత్రిగా ఉన్న హరీశ్ రావు బడ్జెట్ లో రూ. 1500 కోట్లు కేటాయించి 400 కోట్లు కూడా ఇవ్వలేదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, జాగాలను లీజులకు తీసుకు బకాయిలు కూడా కట్టేదని విమర్శించారు. దీనిపై సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు స్పందిస్తూ.. ఆర్టీసీ



యూనియన్లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. ఆర్టీసీలో తమ పార్టీ అనుబంధం సంఘం గుర్తింపు యూనియన్ గా ఉందన్నారు. ఖమ్మంలో ఓ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్నారని, ఎంతో మంచి వ్యక్తి చనిపోయారని గుర్తు చేశారు. యూనియన్లను రద్దు చేసిన వారికి మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోడియం దగ్గర బైఠాయించి నిరసనకు దిగారు. ఇదే ప్రశ్నపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఆర్టీసీ యూనియన్ కు గౌరవాధ్యక్షుడిగా ఉన్న హరీశ్ రావును తప్పించేందుకే అప్పటి సీఎం కేసీఆర్ ఆర్టీసీ సంఘాల రద్దు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు.

# ల్యాండిటైటిలింగ్ యాక్ట్‌ను రద్దు

ఎపి అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం

యాక్ట్‌పై చర్చించిన సభ

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు లాక్కునే స్థితి

టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది..

దీనిని రద్దు చేయాలన్న నిర్ణయం తీసుకున్నాం

అసెంబ్లీలో చట్ట రద్దుపై సిఎం చంద్రబాబు

అమరావతి,జూలై24 : వైసీపీ తీసుకొచ్చిన ల్యాండిటైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ రద్దు ప్రతిపాదనను రెవెన్యూపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ సభలోప్రవేశ పెట్టారు. దీనిపై మాట్లాడిన మంత్రి... భూమితో ప్రజలకు ఉండే అనుబంధాన్ని దూరం చేసేందుకు నియంత తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించారు. ఐదేళ్లుగా చేసిన ఎన్నో ప్రభుత్వ భూములు దోచుకున్న వైసీపీ నేతలు, తర్వాత అధికారంలోకి వస్తే ప్రైవేటు భూములుకూడా లాక్కునేందుకు ఈ చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ బిల్లు మాట్లాడిన సీఎం చంద్రబాబు' ఇది భయంకరమైన చట్టం. ఏమాత్రం ఆలోచించకుండా చట్టాన్ని తీసుకురావడంతో చాలా సమస్యలు వచ్చాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి ఉంటే.. పౌరుల ఆస్తి హక్కులు మింగేసే వాళ్లు. ఇప్పటికే చాలా వరకు భూ వివాదాలు పెరిగిపోయాయి. నేను కుప్పంలో ఇప్పటి వరకు ఎప్పుడూ చూడని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఐదేళ్లలో అంతటి దారుణాలు చేశారు. 22ఏ ప్రకారం ఎవరిదైనా భూమిని ప్రభుత్వ భూమిగా మార్చేస్తారు. తర్వాత సెటిల్ మెంట్ చేస్తారు. ఒక వేళ భూ యజమానులు వీళ్ల ఒప్పందాలకు అంగీకరిస్తే దాన్ని ప్రైవేటు భూములుగా మార్చేస్తారు. సెంటిమెంట్‌గా వస్తున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇస్తారు. అలాంటి భూములపై సీఎం ఫొటో వేయడం దుర్మార్గం. ప్రజల్లో ఆవేశం ఉన్నా ఏం చేయలేకపోయారు. భూ సర్వేపేరుతో డబ్బులు ఖర్చు పెట్టి వివాదాలు పెంచారు. వీటన్నింటిపై పూర్తిగా స్టడీ చేసిన తర్వాత నిర్ణయాలు తీసుకుంటాం అన్నారు. అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దీనిపై నిరసన తెలియజేస్తే కనీసం పునరాలోచిస్తామన్న మాట కూడా మాట్లాడలేదు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తులు లాగేసే పరిస్థితి ఉంది. భూవివాదంలో 533 సివిల్ కోర్టు అధికారాలను సెక్షన్ 37 నిషేధిస్తుంది. అంటే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది వెళ్లగలుగుతారు. ఈ కొత్త చట్టం ప్రకారం ఏ వ్యక్తినైనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చు. అంటే వాళ్ల గుమస్తాలను ఇందులో పెడితే ప్రజల జాతకాలు రాస్తారు. ఎవరైనా ఈ భూమి నాది అని పెడితే ట్రిబ్యునల్‌కు వెళ్లిపోతుంది వివాదం. అంటే వివాదాలు పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు లాగేయడానికి చేసిన ప్రయత్నం చేసిదన్నారు. ఈ చట్టంలో ఉన్న చెప్పిన కొన్ని సెక్షన్‌లు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఈ చట్టాన్ని అమలులోకి తీసుకొస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 512 ను రహస్యంగా దాచి పెట్టారు. అందుకే నేను పవన్ అన్ని సభల్లో చెప్పాం. ప్రజలు నమ్మారు. ఈచట్టం అమల్లోకి వస్తే ఆస్తులకు రక్షణ ఉండదనే ప్రజలు నమ్మారు. విదేశాల్లో ఉన్న వారి భూములు ఇక్కడ ఉన్నాయి. వాళ్ల రికార్డులు చెక్ చేసుకోకపోతే... వారి భూములు కూడా ప్రభుత్వ భూమలుగా మారిపోతాయి. అందుకే మేము ఇచ్చిన హామీ మేరకు మొదటి ఐదు సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై పెట్టాం. ఇప్పుడు సభల్లో ఆమోదించుకున్నాం. ' అని చంద్రబాబు సభలో తెలియజేశారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆలోచన లేకుండా గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది అని విమర్శించారు. న్యాయవాదులు గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ వివాదాలు పెరిగిపోయాయి.. గత ఐదేళ్లలో కుప్పంలో కూడా భూ వివాదాలుపై ఫిర్యాదులు వచ్చాయి.. ఏదైనా భూమిని 22 ఏ అని వేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది.. ప్రభుత్వం ఒప్పకుంటే మళ్లీ ప్రైవేటు భూమిగా మార్చేస్తారు.. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే రికార్డులు మార్చడం ఈజీ అయిపోయింది.. భూమి తరతరాలుగా వారసత్వం ప్రకారం వస్తోంది.. భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తాం రాజముద్ర వేస్తాం.. సీఎం బొమ్మ వేసి అప్పట్లో పాస్ పుస్తకాలు ఇచ్చారు.. భూ సర్వే ద్వారా వివాదాలు పెరిగాయి అందుకే హోల్డ్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి ఉంది అని చంద్రబాబు అన్నారు. ఎంత మంది హైకోర్టుకు భూ వివాదాలపై వెళ్లగలుగుతారు.. గత చట్టం వల్ల ఎవ్వరైనా ఈ భూమి నాది అంటే అది ల్యాండ్ ట్రిబ్యూనల్ కు వెళ్లిపోతుంది.. తద్వారా ప్రైవేటు



ఆస్తులు లాగేయాలని చూసారు.. ఈ చట్టం వారసత్వ చట్టానికి విరుద్ధంగా ఉంది.. ఈ చట్టంలో ఉన్న పలు సెక్షన్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. ఈ చట్టానికి సంభందించి తెచ్చిన 512 జీవోను రహస్యంగా ఉంచారు.. మేం వచ్చాక చట్టాన్ని రద్దు చేస్తామన్నాం.. ఇతర దేశాల్లో ఉన్నవారి భూములు రికార్డులు మార్చితే 2 ఏళ్లలోపు గుర్తించకపోతే డీమ్డ్ టూ బి అని పెట్టేశారు.. ఈ నల్ల చట్టానికి సభ్యులు అందరూ కలిసి మంగళం పాడాలి అని కోరుతున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కుప్వారా ఎన్‌కౌంటర్‌లో జవాన్ మృత్యువాత

ఉగ్రవాదిని మట్టుబెట్టిన భద్రతా బలగాలు

శ్రీనగర్,జూలై24: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో జవాన్ నాయక్ దిల్వార్ ఖాన్ ప్రాణాలు కోల్పోయారు. ఒక ఉగ్రవాదిని



భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారం మేరకు కుప్వారాలోని లోలబ్ ప్రాంతంలో గత కొద్దిరోజులుగా ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారంనాడు టెర్రరిస్టుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం చేయడంతో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట సమాచారం మేరకు కౌతువ్ ప్రాంతంలో భారత ఆర్మీ, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా గాలింపు జరుపుతుండగా మంగళవారం రాత్రి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని శ్రీనగర్‌కు చెందిన చినార్ కాప్స్ తెలిపారు. టెర్రరిస్టులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో బలగాలు తిప్పికొట్టాయని, ఈ కాల్పుల్లో ఒక జవాను గాయపడ్డాడని, ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశాడని చెప్పారు. ఒక ఉగ్రవాదిని కూడా బలగాలు మట్టుబట్టినట్టు అధికారులు తెలిపారు. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. కాగా, ఈ ఏడాది జనవరి నుంచి జులై 15వ తేదీ వరకు జమ్మూకశ్మీర్‌లోని వివిధ ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లలో 10 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మరణించారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారంనాడు రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి శకం ఆరంభమైందని, రాష్ట్రం పురోగమన దశలో ఉందని చెప్పారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967